


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు 13


# సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

## కవి సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24: సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం రవీంద్రభారతీలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు, సాహితీవేత్తలు కీలక పాత్ర పోషించారని, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. మన తెలుగు సాహిత్యానికి ఏనలేని చరిత్ర ఉందని, నన్నయ, తిక్కన, ఎర్రప్రగడ నుంచి కృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ తర్వాత ధాశరది, కాళోజీ లాంటి వారి రచనలు ప్రజలను చైతన్యం, జాగృత పరిచాయన్నారు. ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు కవులు, పండితులు, రచయితల ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తెచ్చి సమాజంలో మార్పుకోసం కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. సామాజిక రుగ్మతలు, యువతలో పెడధోరణులు నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

# సమస్యల పరిష్కారానికి పాదయాత్ర

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి : డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ మేరకు బుధవారం కొత్తపేట డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ లో ఎమ్మెల్యే కాలనీవాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.దానిలో భాగంగా గతంలో మీరు మంజూరు చేసిన మంచినీటి సదుపాయం, ప్రస్తుతం మా కాలనీ లో ఆరు అంతర్గత రోడ్లు ఉన్నాయని అందులో రెండు రోడ్లలో మాత్రమే డ్రైన్స్ సదుపాయాలు ఉన్నాయని కావున మిగిలిన రోడ్ల నందు నూతన డ్రైన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్ని చోట్ల అదనపు స్తంభాలు ఏర్పాటు చేయాలని, నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కాలనీ ఓపెన్ జోన్లో ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాకు రెసిడెన్షియల్ జోన్ లోకి మార్చాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ,ఓపెన్ జోన్ విషయంలో గతం లో సంబంధించిన మంత్రి తో మాట్లాడడం జరిగిందని, ఎవరు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దు అన్నారు. అలాగే నూతన డ్రైన్స్ స్తంభాల గురించి అధికారులచే మాట్లాడి పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన రోడ్లు వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కొత్తపేట డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, ఇటికల యాదగిరి ,యాసిన్,జోగు నాగేష్,అనిల్ ,బాలాజీ, కరుణాకర్ ,శ్రీనివాస్ ,కాలనీవాసులు శ్రీనివాస్ యాదవ్ ,రాకేశ్ ,సతీశ్ ,శేఖర్ ,దీపక్, రాజేష్, సాయి,అరుణ్, శివ,రసూల్,వెంకటేష్ గుప్తా,నాగేశ్వరరావు,రమేష్, రాజు, శ్రీనివాస్, యాదయ్య,ఉదయ్,హుస్సేన్,మరియమ్మ,మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 14 ఎజెండా అంశాలు...

# 10 టేబుల్ ఐటమ్‌లకు ఆమోదం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, మహ్మద్ సలీం, డా.ఆయేషా హుమేరా, బాత జబీన్, మహాలక్ష్మి రామన్ గౌడ్, మహమ్మద్ బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప లు పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, అలివేలు మంగతాయారు, సుభద్రాదేవి, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, ఆర్ హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, సి ఈ సహదేవ్ రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. **స్టాండింగ్ కమిటీ ఆమోదించిన ఎజెండా అంశాలు** .. 1. అల్వాల్ సర్కిల్ లోని చిన్నరాయుని చెరువు నుండి దినకర్ నగర్ వరకు రూ.295.00 లక్షల అంచనా వ్యయంతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు కమిటీ ఆమోదం.2. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో (గ్రౌండ్ ఫ్లోర్, దక్షిణ వైపు) ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నడపటానికి %వీ/౦%. స్నేహిత స్వయం సహాయక సంఘంతో SHG 3 సంవత్సరాల పాటు %వీశీఖ% కుదుర్చుకోవడానికి కమిటీ ఆమోదం.3. కియోస్క్ నం.08 (%ఖదీ=% పార్క్, జూబ్లీహిల్స్) ఓపెన్ యాక్షన్ లో కేటాయించేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం.

మిగతా 2లో

# సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి :**విద్యార్థులను రేపటి పౌరులుగా గురువులు తీర్చిదిద్దినట్లు, సమాజాన్ని తట్టిలేపే శక్తి కవులు, కళాకారులు, సాహితీవేత్తలకే ఉందని చెప్పారు. తెలంగాణ సమాజంలో ఒక సామాజిక చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కవులు, రచయితలు, సాహితీవేత్తలు, మేధావులు, కళాకారులపై ఉందన్నారు. రచయితలు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, మీరిచ్చే సలహాలు సూచనలను స్వీకరిస్తామని మంత్రి తెలిపారు. ప్రజల వద్దకు సాహిత్యాన్ని తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు . కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, రమాదేవి, కవులు, సాంస్కృతిక శాఖ సలహామండలి సభ్యులు సదస్సులో పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# స్టాండింగ్ కమిటీలో 14 ఎజెండా అంశాలు... 10 టేబుల్ ఐటమ్‌లకు ఆమోదం

**మొదటి పేజీ తరువాయి :**4. 145 వార్డు సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు ప్రస్తుతం ఉన్న మెడికల్ ఇన్సూరెన్స్ పొడిగింపును (ఒరియెంటల్ ఇన్సూరెన్స్ ద్వారా) ఫిబ్రవరి 2026 వరకు కొనసాగించడానికి ర్యాటిఫికేషన్. మొత్తం వ్యయం: రూ.33,53,705/- లకు కమిటీ ఆమోదం.5. హెచ్ సిటీ ప్రాజెక్ట్ లలో భాగంగా ఆర్.కే.పురం వద్ద %=ాదీ% మరియు %=ఖదీ% నిర్మాణానికి (45 మీ. రోడ్డు వెడల్పు) గానూ 52 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.6. యాకుత్‌పురలోని ఎస్.ఆర్.టి కాలనీలో లండన్ బ్రిడ్జి పునర్నిర్మాణం %-% వ్యయం రూ.295.00 లక్షలు %- చీూ% కన్సల్టెంట్ సేవల వినియోగానికి కమిటీ ఆమోదం.7. మల్లేపల్లి (వార్డ్-76) లో రూ. 485 లక్షల వ్యయంతో ఫుట్‌బాల్ గ్రౌండ్ ఆధునికీకరణకు కమిటీ ఆమోదం.8. మౌలాలి (వార్డ్ నం.04) లో జీహెచ్‌ఎంసీ వార్డ్ కార్యాలయ భవనం 1వ అంతస్తులో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కమిటీ ఆమోదం.9. సుభాష్ చంద్రబోస్ నగర్, ఆదిత్య నగర్ (మాధాపూర్) లో రూ. 280 లక్షల వ్యయంతో గ్రేవ్ యార్డుల అభివృద్ధి కి కమిటీ ఆమోదం. 10. శిల్పా హిల్స్ (%ూజ% శ్మశాన వాటిక), కృష్ణానగర్ (హిందూ శ్మశాన వాటిక) లను రూ.240.00 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు కమిటీ ఆమోదం.11. స్ట్రీట్ లైట్స్ నిర్వహణ కోసం (3 నెలల పాటు) కొత్త టెండర్లు పిలవాలా లేదా ప్రస్తుత 17 మంది %ఱ×జ% విక్రేతలతో కాంట్రాక్ట్ పొడిగించాలా అనే నిర్ణయం.12. %వీ/ం. ×దీ×% గ్రూప్ (%×) ా్స%. ఒప్పందాన్ని 19-12-2025 వరకు ఒక త్రైమాసికం పొడిగించడానికి అనుమతి.

**13. GHMC ప్రకటన మాడ్యూల్ మార్పులు:** ౧ ట్రేడ్ బోర్డ్స్/ప్రకటన లైసెన్స్ జారీ అధికారాన్ని డిప్యూటీ కమిషనర్లకు అప్పగించడం, అప్పీల్ అధికారులుగా జోనల్ కమిషనర్లను నియమించడం, %×ు% వింగ్ ద్వారా ప్రకటన మాడ్యూల్ సవరణలు చేయించడం.

14. నాగోల్ సరస్సు నుండి %ాచీణూ% డ్రెయిన్ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం (వార్డ్ నం.11, నాగోల్) %-% వ్యయం రూ.298.00 లక్షలు %-% అనుమతి.

**టేబుల్ ఐటమ్స్:** టేబుల్ ఐటెం నం. 01: స్టాండింగ్ కమిటీ, జీహెచ్‌ఎంసీ ముందు క్రింది విషయాలపై అవసరమైన ఆదేశాల కోసం ప్రతిపాదన సమర్పించబడింది:(%ఖ%) జీహెచ్‌ఎంసీ పరిమితులలోని అన్ని రిటైల్ మాంసం %డ% బీఫ్ దుకాణాలు మరియు గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలను ప్రతి సంవత్సరం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ప్రత్యేక సందర్భాల్లో మూసివేయడానికి, జీహెచ్‌ఎంసీ చట్టం, 1955 లోని సెక్షన్ 533(%ఎ%) కింద కమిషనర్‌కు ఇవ్వబడిన అధికారాల ప్రకారం ఆదేశాలు జారీ చేయడం. ( b) ప్రతి సంవత్సరం భవిష్యత్తులో కూడా, కమిషనర్, జీహెచ్‌ఎంసీ అవసరమని భావించే రోజుల్లో మాంసం, బీఫ్ దుకాణాలు మరియు గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలను మూసివేయడానికి ఆదేశాలు జారీ చేసే అధికారం జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఇవ్వడం.

టేబుల్ ఐటెం నం. 02: "సీసీ రోడ్డు నిర్మాణం - H.No.19-3-354/19 వద్ద శ్రీ సాయి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, %ూ.చీశీ%:12 నుండి %ఎ.చీశీ.19-3-354/13/Aవరకు శివ సాయి నగర్, డిపికే బస్తీ, గాంధీ విగ్రహం ఎదురుగా, %ూ.చీశీ%:52 నుండి కుషలుడు వార్డు కార్యాలయం (%ఎ.చీ%. రెడ్డి ఇల్లు) వరకు, బాబా నగర్, వార్డు నం.61, కిషన్‌బాగ్ సర్కిల్-12, జీహెచ్‌ఎంసీ మరియు బాబా నగర్‌లోని %ఎ.చీశీ%.19-3-267/52/2 (నియాజ్) నుండి %ఎ.చీశీ%.19-3-267/52/1 (సుభాన్) వరకు, అలాగే %ఎ.చీశీ%.19-3-267/50 నుండి సోనియా గాంధీ నగర్ అసోసియేషన్, తరువాత శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ ఇల్లు %ూ.చీశీ%.21 వరకు, అలాగే నెహ్రూ నగర్‌లో %ఎ.చీశీ%.19-2-215/4 నుండి శ్రీకృష్ణ నగర్ %ఎ.చీశీ%.19-2-215/3 (సత్యవతి బాయి ఇల్లు) వరకు %-% వార్డు నం.3, చార్మినార్ సర్కిల్-9, %+ఎవీజ% లో, అంచనా వ్యయం రూ.313.00 లక్షలు %-% కార్పొరేషన్‌కు సిఫార్సు %-% పరిపాలన ఆమోదం కోరబడింది."టేబుల్ ఐటెం నం. 03: "స్టార్మ్ వాటర్ డ్రెయిన్ (RCC బాక్స్ డ్రెయిన్) నిర్మాణం - సాయి నగర్ ఆర్చ్ నుండి టి.ఐ.ఎఫ్.ఆర్ కాంపౌండ్ వాల్ కల్వర్ట్ వరకు, వార్డు నం.3లోని కృష్ణారెడ్డి నగర్ రోడ్ నం.1, రోడ్డు నం.2, కాప్రా సర్కిల్, చర్లపల్లి లో రూ.285.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించేందుకు కార్పొరేషన్‌కు సిఫార్సు %-% పరిపాలన ఆమోదం కోరబడింది.టేబుల్ ఐటెం నం. 04: సీసీ రోడ్డు నిర్మాణం %-% అల్వాల్ సర్కిల్ వార్డు నం.133లో హై టెన్షన్ లైన్ మార్గంలో వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్ క్లేవ్ వరకు 2025-26 ఆర్థిక సంవత్సర నిధులు రూ.450.00 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు అనుమతి.టేబుల్ ఐటెం నం. 05: కాప్రా సర్కిల్ వార్డు నం. 2 లో భవాని నగర్ నుండి బావి బజార్ నాలా మీదుగా ఇ.టి.డి.సి నార్త్ కమలా నగర్ నాలా వరకు రూ.395.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న "%=జజ% బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కార్పొరేషన్‌కు సిఫార్సు %-% పరిపాలన ఆమోదం కోరబడింది."టేబుల్ ఐటెం నం. 06: లోయర్ ట్యాంక్ బండ్ నుండి సెక్రటేరియట్ వరకు కనెక్ట్ చేసే ఫ్లైఓవర్ కు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం %-% కార్పొరేషన్‌కు సిఫార్సు %-% ఆమోదం కోరబడింది.టేబుల్ ఐటెం నం. 07: మల్కాజిగిరి సర్కిల్, డివిజన్ 136లో ఆర్‌కే పురం ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ జోన్ ఆపరేషన్ మరియు నిర్వహణ బాధ్యతలను అనుభవజ్ఞులైన ఏజెన్సీకి అప్పగించేందుకు %-% ఆమోదం కోరబడింది.టేబుల్ ఐటెం నం. 08: మూసాపేటలోని %ఖూఎదీ% మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వివిధ స్పోర్ట్స్ కార్యకాలపాలకు యూజర్ చార్జీలు ఫిక్స్ చేయడం కోసం ఆమోదం కొరకు సమర్పణ.టేబుల్ ఐటెం నం. 09: బండ్లగూడ మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకానికి అనుమతి కోరబడింది.టేబుల్ ఐటెం నం. 10: జీహెచ్‌ఎంసీ అవుట్‌సోర్సింగ్/ స్వయం సహాయక సంఘాల వర్కర్ల జీత ఖాతాలను ప్రైవేట్ బ్యాంకులో ప్రారంభించడానికి ప్రతిపాదన" %-% స్టాండింగ్ కమిటీ ముందు సమర్పించబడింది. క్రింది అంశాలపై ఆమోదం కోరబడింది. తద్వారా పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మరియు టెర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లబ్ది కలిగేలా చూడటం.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నిరంతర ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

## ప్రజల మన్ననలు చూరగొన్న నాయకుడు రంగరాయ ప్రసాద్

### మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ప్రజా మన్ననలు పొందుతున్నారని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ జన్మదినం వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంభీపూర్ కృష్ణ, కోలన్ బల్ రెడ్డి, కోలన్ సునీల్ రెడ్డి, బొర్రా చందు ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, రవి కిరణ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు సాల్వతో సత్కరించారు. అనంతరం మొక్కలను బహూకరించి, కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## దసరా సందర్భంగా బస్తీవాసులకు చీరలు పంపిణీ చేసిన నాగులూరి సాయిబాబా





సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ సీనియర్ ప్రముఖ పారిశ్రామికవేత్త నాగులూరి సాయిబాబా చిలకలగూడా డివిజన్ కింది బస్తీ వాసులకు దసరా సందర్భంగా చీరల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కిందిబస్తీ నాయకులు ధర్మేందర్ రూపేష్, చిన్నా, ఆంజనేయులు, సతీష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం

### వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ యాదవ్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వయం ఉపాధి కింద యువతకు రుణాలు మంజూరు చేస్తామని బీసీ కార్పొరేషన్ లో పెండింగ్లో ఉన్న రుణాలను వెంటనే మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం వర్కింగ్ అధ్యక్షునిగా రమేష్ కుమార్ యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎం.పి. ఆర్ కృష్ణయ్య... అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ల సతీష్, కార్యదర్శి రవి, బీసీ నాయకులు రమ,శివ,నరేష్ గౌడ్ పాల్గొన్నారు

## దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని జై మాత ది యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాన్ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,

## ఉస్మానియా వైద్య కళాశాలకు ఐ.ఎస్.ఓ. గుర్తింపు పత్రాన్ని అందుకున్న కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజారావు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కోఠిలోని ఉస్మానియా వైద్య కళాశాలకు వరుసగా నాలుగోసారి ఐ.ఎస్.ఓ.9001–2015 గుర్తింపు లభించింది. ఈ మేరకు బుధవారం సంస్థ ప్రతినిధి శివయ్య ప్రత్యేకంగా గుర్తింపు పత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజారావుకు అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు నాలుగోసారి గుర్తింపు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కళాశాలలో మెరుగైన మౌళిక వసతులు,సదుపాయాలు,నాణ్యమైన విద్యా ప్రమాధాలు పెంపొందించడం మూలంగానే ఈ గుర్తింపు వచ్చిందన్నారు. కళాశాలకు గుర్తింపు రావడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి ఉద్యోగులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. చారి,డా. పద్మావతి,డా. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను భక్తితో పూజించిన టీఎన్జీవో నేతలు..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దసరా నవరాత్రులను పురస్కరించుకొని దుర్గామాతకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ లో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో టీఎన్జీవోస్ యూనియన్ నేతలు కేఆర్ రాజ్ కుమార్, ఫణి రాజ్, దుర్గారాణి, విజయసాగర్, జహీర్, నాగార్జున రెడ్డి, సైదా నాయక్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

## కౌమారి శారదాంబ.. పాహిమాం



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి.శంకరమఠంలో కొలువైన శారదాంబ బుధవారం కౌమారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం వేద మంత్రాలతో ఉదయాస్తమాన పూజ నిర్వహించారు.సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై ప్రవచించారు.ఈ సందర్భంగా ఆయన జ్ఞానం, మోక్షం, ధర్మం తదితర విషయాలను జనరంజకంగా వివరించారు.అనంతరం జరిగిన వాద్య సమ్మేళన కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## మానసికంగా ఆర్థికంగా వేధించిన వారిపై చట్ట రీత్యా చర్యలు : ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్




ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి:జూనియర్ విద్యార్థులను శరీరకంగా, మానసికంగా ,ఆర్థికంగా వేధించిన వారిపై చట్టా రీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడా రు. బుధవారం రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు "యాంటీ రాగింగ్ పోగ్రామ్ నిర్వహించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని చెప్పారు. రాగింగ్ విషయంలో యాంటీ రాగింగ్ కమ్యూనిటీకి యాంటీ రాగ్గింగ్ స్క్వాడ్ కి ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## డా.అక్కినేని పురస్కారాలు ప్రదానం : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్

ముషీరాబాద్,మేజర్న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.అక్కినేని 101 వ జయంతి వేడుకలు త్యాగరాయగానసభలో జరిగాయి.రేలంగి నర్సిహారావు సినీ దర్శకులు,డా.జుర్రు చెన్నయ్య పరిపాలనరంగం తెలంగాణ సారస్వత పరిషత్,పొత్తూరి సుబ్బారావు సాహితీకిరణం సంపాదకులు, బొప్పన నరసింహారావు (బుజ్జి)కళావిపంచి అధ్యక్షులు,డి.తిరుమల్వేరరావు ఆరాధన ఆర్ట్స్ అధ్యక్షులు,ఏవీఎన్ఆర్ఎల్ కామేశ్వరరావు విద్యారంగం,కన్నెగంటి అనసూయ సాహిత్య రంగం, డా.వి.సంపత్కుమార్ వైద్యరంగం, రామరాజు లక్ష్మి శ్రీనివాస్ సంగీతం, అడ్ల రాంబాబు సినీ పాత్రికేయం –డా.అక్కినేని పురస్కారాలను అందుకున్నారు. వీరిని సంస్థ ఘనంగా సత్కరించింది.డా.కేవీ రమణాచారి రిటైర్డ్ ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లంకీ లక్ష్మీనారాయణ యువకళావాహిని, సిరామకృష్ణ (రైల్వే),డా.రామరాజు శ్రీనివాసరావు ,డా.మహ్మద్ రఫీ, ,ఆర్.శ్యామ్ సుందర్, వడ్లకొండ వెంకట్రావు, ఆరాధన అధ్యక్షులు లోకం కృష్ణయ్య సీనియర్ జర్నలిస్టు, గిడుగు కాంతికృష్ణ –అతిథులుగా హాజరయ్యారు. పి.మోహన్కుమార్ గాంధీ వ్యాఖ్యానం అందించారు. వీణారా గచం దిజిరక (ఆకావాణి),రామరాజు లక్ష్మీశ్రీనివాస్ (గుంటూరు) –వీణాకచేరి సమ్మోహనంగా సాగింది. శ్రీసాయి లలిత మ్యూజిక్ అకాడమీ లలితారావు,టీవీరావు, సమర్పణలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. కార్తీక దెవలపర్స్ (హైదరాబాద్, బెంగుళూరు )ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# జీఐఎస్ పై పట్టు ప్రగతికి మెట్టు

## సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరావు ఉద్బోధ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్)పై పట్టు సివిల్ ఇంజనీర్లుగా రాణించడానికి, తక్కువ వ్యవధిలో సులువుగా ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ఉపకరిస్తుందని హైదరాబాదు ఇన్వాయిస్ లోని ఓషన్ డేటా మేనేజ్ మెంట్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి 'రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ తో సివిల్ ఇంజనీరింగును సాధికారపరచడం' అనే అంశంపై బుధవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భౌగోళిక సమాచార శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ రావు వివరిస్తూ, రిమోట్ సెన్సింగ్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్), సర్వేయింగ్ పద్ధతుల ద్వారా భౌగోళిక (జియోస్పేషియల్) సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడం, వివరించడంలో దాని పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. తరచుగా ప్రాదేశిక డేటాబేస్ గా పిలువబడే జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (జీఎస్ఐ), సహజ వనరుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక,పర్యావరణ స్థిరత్వం లో సవాళ్లను మనం అర్థం చేసుకుని, పరిష్కరించే విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయని ఆయన చెప్పారు. ఉపగ్రహ కక్ష్యలు, ప్రాదేశిక స్పష్టత, భూమి ఉపరితలాన్ని పర్యవేక్షించడంలో వాటి వినియోగంతో సహా రిమోట్ సెన్సింగ్ యొక్క ప్రాథమిక సూత్రాలను డాక్టర్ రావు వివరించారు. పట్టణ వరద నివారణ, విపత్తు నివారణ, అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక కోసం 1డీ, 2డీ హైడ్రోడైనమిక్ నమూనాను అనుసంధానించే జీఐఎస్, పొంగిపొర్లే వరద వంటి అధునాతన వరద నమూనాల వాడకం గురించి కూడా ఆయన విశదీకరించారు.వర్షపాత అంచనా,మేఘ మథనం (క్లౌడ్ సీడింగ్) విశ్లేషణను ఎలా నిర్వహిస్తుందో తెలియజేయడంతో పాటు, ప్రభుత్వ సిబ్బంది చేసే అవినీతిని అరికట్టడానికి పారదర్శక డేటా వినియోగాన్ని జీఐఎస్ ఎలా నిర్ధారిస్తుందో డాక్టర్ రావు వివరించారు. హైదరాబాదులోని చెరువులు, కుంటలకు సంబంధించిన ఉపగ్రహ డేటా 1975 నుంచి నేటి వరకు అందుబాటులో ఉందని, దానిని ఉచితంగానే వినియోగించుకోవచ్చని అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో నిర్ణయం తీసుకోవడాన్ని మెరుగుపరచడానికి ఐవోటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిల్ లెర్నింగ్ ద్వారా డిజిటల్ ట్విన్ టెక్నాలజీ, భౌతిక వ్యవస్థల యొక్క రియల్–టైమ్ వర్చువల్ ప్రతిరూపాలు భవిష్యత్తులో సివిల్ ఇంజనీర్ల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు. తొలుత, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ చేపూరి అఖిలేష్ అతిథిని స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేయగా, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషాతో కలిసి సత్కరించారు.

## నగరంలో 24 నిముషాలలో 24 గంటల వర్షం పడటంతో ఇబ్బందులు




**-హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 24 నిముషాలలో 24 గంటల వర్షం పడటం తో ఇబ్బందులు తెలెత్తుతున్నాయని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖామంత్రి గడ్డం వివేక్ తో కలిసి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పలు డివిజన్లలో పర్యటించారు. షేక్ పేట డివిజన్ లో ఓయూ కాలనీ లో పెండింగ్ పనులతో పాటు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. వర్షాలు కారణంగా చేయాల్సిన పనులు, చేసిన పనులు గూర్చి స్థానిక నేతలు మంత్రికి వివరించారు. ఇప్పటికే శంకుస్థాపన చేసిన పనులు వేగవంతం చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE -CUM-XI M.M. RANGA REDDY DISTRICT AT :RAJENDRANAGAR**

O.S.NO. 525 OF 2025

BETWEEN:

Smt. Rekha and others ...plaintiff

AND

The Tahsildar, Gandipet Mandal and another ...Defendants

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiffs to declaration of the legal heirs of the deceased Late Deva Ram Kumavath as lineal descendant, that the concerned authorities or people who are interested on the above claim, by this paper publication made against all concerned, if you have an objection the all of you appear before the Hon'ble Court on 16-10-2025 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decided on merits and passed the appropriate orders.

(BY ORDER OF THE HON'BLE COURT)

**(G.RAJENDER)** Advocate
# Flat No. 403. Medha Rejoice Apartment, Sarojini Block, R.K. Nagar, Attapur, Hyderabad - 500 048. Cell : 9848339969

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDARNAGAR**

O.S. No. 474 OF 2025

BETWEEN:

Shahanaz & another ...Plaintiffs

AND

1. The Thasildar, Thasildar Office, Rajendarnagar Mandal, Rajendarnagar, Range Reddy District and others ...Defendants

To,

All the Concerned. ..Defendant No.2

Please take notice that whereas the above named plaintiffs herein has filed above suit i.e. O.S. No. 474 of 2025 against you for seeking declaration to declaring the plaintiffs are the only legal heirs/successor of deceased Late Mohammed Javeed All @ Mohamed Javeed. S/o. Late Yakub Ali, who died on 18.05.2025 and the above said suit is posted to 06.10.2025 for your appearance before the above mentioned court at 10.30 A.M. either through your counsel or in person, if you failed to appear on the said date, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

**MUNEER BASHA SHAIKH**
**Syed QUTUBUDDIN HUSSAINI**
**T. ASHOK KUMAR, G. VIDYASAGR & M.A.GAFAR,** ADVOCATES
0/o. 17-9-158, Ground Floor, Firasath Residency, Kurmaguda, Sayeedabad, Hyderabad
COUNSELS FOR THE PLAINTIFFs
Cell: 7013220596

**IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE CUM ACJM MEDCHAL MALKAJIGIRI DISTRICT: AT: MALKAJIGIRI/KUSHAIGUDA**

O.S.No. 685 of 2025

Between:

1. Smt. VIJAYA SURANA, W/o Late AMRITLAL PREMRAJ SURANA, aged 83 years, Occ: House Wife, 2. AMIT AMRITLAL SURANA S/o Late AMRITLAL PREMRAJ SURANA, aged 57 years, Occ: Private employee Both R/o H.No. 1-4-52/E, Kakatiya apartments, Street No.8,HABSIGUDA, Hyderabad-500007. 3. DEEPALI SUNIL LODHA D/o Late AMRITLAL PREMRAJ SURANA, aged 54 years, Occ: House Wife, Address: Plot No. 23, Snehasudha apartments Jalgaon, Maharastra ...Plaintiffs

A N D

1. Tahasildar/MRO, Medipally Mandal MEDCHAL MALKAJIGIR District-500098.
2. All concerned ....Defendants

To

All Concerned ..Defendant No.2

The above named Plaintiffs 1 to 3 filed the above suit to declare them as legal heirs of the deceased Late. AMRITLAL PREMRAJ SURANA S/o Late PREMRAJ SURANA, who died on 25-05-2023, who is the husband of the plaintiff No.1 and father of No.2 & 3 in respect of the below mentioned schedule property. The said SUIT stands posted to 27-10-2025. Therefore any person (s) having any objection for the same, they may appear before the Hon'ble court on 27-10-2025 at 10.30 A.M personally or instructed by their counsel, otherwise the matter will be decided as per law.

PLAINT SCHEDULE

All that residential Flat bearing No.303 on III, floor, admeasuring 1050, sft, including common areas and one car parking (80 sft), together with UDS of 31 sq.yds out of 500 sq.yds, constructed on Plot Nos. 82 and 83 part, in Survey numbers 53/ e, 54/A 55/aa& 56/aa in "SRI BALAJI HEAVENS" apartments, bearing H.NO.8-104/14/303, situated at, Peerzadiguda village, Ghatkesar/ Medipally Mandal, old Ranga Reddy district, Now under Medchal-Malkajigiri district Telangana with PTIN NO: 1198005675, and bounded within the following boundaries:-(Flat Boundaries) (Plot Boundaries) NORTH : Open to sky Plot No.81 SOUTH : Open to sky Plot No.83 part EAST : Corridor 25'wide Road WEST : Open to sky Plot No.92&91 part

BY ORDER OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE CUM ACJM MEDCHAL MALKAJIGIRI DISTRICT: AT: MALKAJIGIRI

Sd/- **MOVVA SRINIVAS, K.N.V.SUBRAMANIAM, SMT.K.ARUNA**
ADVOCATES
FLAT NO.101, MAHALAKSHMI SRI NILAYAM, PLOT NOS. 908&913, ROAD NO.44, HMDA LAYOUT, UPPAL BAGAYAT, UPPAL, HYDERABAD 500039.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పెద్దపీట



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తరగతి గదిలోనే కాకుండా, ఇతరత్రా కార్యకలాపాలలో కూడా చురుకుగా పాల్గొనడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయించింది. సాంకేతికత, స్థిరత్వం, చర్చ, సామాజిక సేవ, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి విభిన్న కార్యక్రమాలతో ప్రాంగణం సజీవంగా మారింది. ఈఈసీఈ విద్యార్థులకు రోబోటిక్స్ 2.0 కార్యశాలతో పాటు, జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) కొత్త సభ్యుల నియామకాన్ని ప్రారం భించారు. విశ్వవిద్యాలయం యొక్క హరిత నిబద్ధతను బలోపేతం చేస్తూ, చరైవేతి విద్యార్థి విభాగం టాలెంట్ కేఫ్ వెనుక మొక్కలు నాటింది. మేధోపరమైన చర్చలను కొనసాగించే లక్ష్యంతో డిబేట్ సొసైటీ హైలీ -7 పేరిట డిబేట్ టోర్నమెంటును నిర్వహించింది. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవంలో భాగంగా, కొత్తగా చేరిన వాలంటీర్లను స్వాగతించారు. సృజనాత్మకత, కెరీర్ సంసిద్ధత కోసం శిక్షణ, సామర్థ్య అభివృద్ధి చొరవ (టీఎఫ్సీ) విద్యార్థులను వాస్తవ ప్రపంచ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా విద్య-పరిశ్రమల మధ్య వారధిని నిర్మించడానికి రూపొందించిన బియాండ్ నంబర్స్ లఘు చిత్రాన్ని ప్రదర్శించింది. బీటెక్ లో మేజర్, మైనర్ సబ్జెక్టులను ఎంపిక చేసుకోవడంపై నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవిష్కరణ, సేవ, వ్యక్తిగత వృద్ధి ద్వారా గీతం హైదరాబాదు విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా, బాధ్యతాయుత పౌరులుగా పెంపొందించడానికి తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించింది.

# ధర్తీమాత ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులు

## ఆలయంవద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా పూర్తి కృషి-పూజారి వై. బాబూగురు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ముస్లీంజంగ్ బ్రిడ్జి చౌరస్తాలోగల చారిత్రాత్మకమైన శ్రీ భూలక్ష్మమ్మ (ధర్తీమాత) దేవాలయంలో అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 22వ తేదినుంచి ప్రారంభం అయిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు ప్రతి రోజు భారీ సంఖ్యలో దూర,.సుదూర ప్రాంతాలనుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి విచ్చేసి,అమ్మవారిని దర్శించుకుని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంవద్ద భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ పూజారి వై. బాబూగురు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేపడుతున్నారు. అంతేగాక అఫ్జల్గంజ్ ఇన్స్పెక్టర్ నునావత్ రవి ఆధ్వర్యంలో, ట్రాఫిక్ పోలీసులుకూడ తమవంతు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తమవంతు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వై. బాబూగురు మాట్లాడుతూ ఇక్కడి అమ్మవారిలో ఎంతో శక్తి ఉందని,అందుకే ఇక్కడి అమ్మవారిని దర్శించుకునేందుకు దూర,సుదూర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చి,అమ్మవారిని ఎంతో శ్రద్ధ భక్తితో దర్శించుకుంటారని, భక్తులు కోరికలు తీరిన తర్వాత భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా తమ మొక్కుబడులను చెల్లించుకుంటారని ఆయన చెప్పారు. అందరి సహకారంతో ప్రతి ఏటా అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇక్కడి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు ప్రతి నిత్యం భక్తులనుంచి భారీగా స్పందన వస్తుందని, ఆలయ ప్రాంగణంఅంతా చిన్నారులు,యువతి, యువకులు,మహిళలు, వృద్ధులు,వికలాంగులుసైతం అమ్మవారిని ఎంతో భక్తిభావంతో దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదాలు అందుకుంటారని,అమ్మవారుకూడ భక్తుల కోరిన కోర్కెలను తీర్చుతుంటారని ఆయన చెప్పారు.

# మల్కాజిగిరి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో... ఘనంగా ' బతుకమ్మ ఉత్సవాలు'

**● సఫిల్ గూడ ట్యాంక్ బండ్ వద్ద సంప్రదాయ భరితంగా సాగిన 'బతుకమ్మ సంబరాలు' ● మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన డీసీ జకియా సుల్తానా, కార్పొరేటర్ సునీత యాదవ్ ● ఆటపాటలతో సందడిగా మారిన సఫిల్ గూడ ట్యాంక్ బండ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రకృతిని పూజించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలు అని జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్జ జకియా సుల్తానా అన్నారు. బుధవారం సాయంత్రం మల్కాజి గిరి జీహెచ్ఎంసీ సర్కిల్ ఆధ్వర్యంలో సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డీసీతో పాటు డీఈఈ లౌక్య, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ హజరైనారు. వివిధ కాలనీల నుంచి తరలి వచ్చిన మహిళలు తీసుకుని వచ్చిన బతుక మ్మలను వారు తిలకించారు. ఈ సందర్భంగా వారు మహిళలకు బతుకమ్మ పండుగ (అట్ల బతుకమ్మ) శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ సంప్రదాయంగా పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. పొదుపు గ్రూపు సంఘాల మహిళలు, వివిధ కాలనీల నుంచి తరలి వచ్చిన మహిళలతో పాటు డీసీ జకి యా సుల్తానా కూడా కొద్ది సేపు బతుకమ్మ చూట్టూ చేరి

ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా డీసీ జకియా సుల్తానా, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ అంటేనే పూలపండుగ అని ఈ పండుగ అంటే మహి ళలు అందరికీ ఎంతో ఇష్టమన్నారు. తమ ఇంటి చుట్టు పక్కల ఉండే మహిళలు అంద రూ కలిసి ఒక చోట చేరి తొమ్మిది రోజుల పాటు రకరకాలుగా గౌరమ్మను కొలుస్తూ, అందరూ ఒకేచోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మ పండుగ జరుపుకోవడం మధురా నుభూతిని నింపుతుందన్నారు. బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లి కార్జున్ , కమ్యూనిటి ఆర్గనైజర్ పుష్పకుమారి, లక్ష్మీ, రాములు, వెంకన్న పర్య వేక్షించారు.సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకూ కొనసాగిన ఈ వేడుకలో 63 పొదుపు గ్రూప్ సంఘాలకు చెందిన మహిళ లు, ఉద్యోగినులు, సిబ్బంది పాల్గొని గౌరమ్మ ను కొలిచి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.





# ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :నల్లగండ్ల హుడా లేఅవుట్ పరిధిలోని కూచిపూడి నృత్య అకాడమీ కనకదుర్గా దేవి ఆలయ ఆధ్వర్యంలో కూచి పూడి నృత్య ప్రదర్శన నిర్వహి ంచారు. ప్రముఖ నాట్య గురువు షణ్ముఖి ప్రదర్శించిన ఈ నృత్య ప్రదర్శనలో చిన్నారులు ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమ ంలో కోస్గి సాన్వి ముదిరాజ్ , కోస్గి వేదాంకిత ముదిరాజ్ , జాహ్నవి ముదిరాజ్, ది సాన్వి, అనగా, పూర్ణచంద్రిక, కియారా, దీక్ష, తన్వి తదితర బాల నర్తకులు సాంప్రదాయ కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చారు. సాంప్రదాయ నృత్య కసరత్తులు, అద్భుతమైన భావ వ్యక్తీకరణ తో చిన్నారులు తమ ప్రతిభను చాటుకొని అభినందనలు అందుకున్నారు .అమ్మవారి సన్నిధిలో జరిగిన ఈ నృత్య ప్రదర్శనకు స్థానిక భక్తులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్న నృత్య కళాకారులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు.గురువు షణ్ముఖి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ నృత్యాలు యువతలో కళాసంపదను నిలబెడతాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులు వెలువడేలా కృషి చేస్తామని తెలిపారు.

# అధికారిక గుర్తింపు ఒక్క తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్‌కే




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కిక్ బాక్సింగ్ పేరిట నకిలీ సంఘాలు బోగస్ సర్టిఫికెట్లు జారీ చేసి క్రీడాకారులను మోసం చేస్తున్నాయని, వాటి నుండి అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం. మహిపాల్, కోశాధికారి పి. శ్రీనివాస్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందిన ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా ను యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం గుర్తించింది. ఈ అధికారిక సంస్థ 2017లో స్థాపించబడి ప్రస్తుతం 25 జిల్లాల్లో విస్తృతమైన సభ్యత్వాన్ని కలిగి ఉంది" అని వివరించారు. అయితే, కొంతమంది చెల్లుబాటు కాని రిజిస్ట్రేషన్లతో కిక్ బాక్సింగ్ పేరుతో సంఘాలను నడుపుతూ క్రీడాకారులను మోసం చేస్తున్నారని హెచ్చరించారు. వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని స్పష్టం చేశారు. "క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, క్రీడా అధికారులు ఈ నకిలీ సంఘాల నుండి తప్పించుకోవాలి. క్రీడపై నిజమైన అభిమానం ఉంటే అధికారిక గుర్తింపు ఉన్న మా సంఘంతోనే పని చేయాలి. బోగస్ సంఘాలతో కలసి క్రీడాకారులను మోసం చేయడం సమంజసం కాదు" అని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# తీరొక్క పూల పండుగ బతుకమ్మ

● రవీంద్రభారతిలో నాలుగో రోజు ఘనంగా బతుకమ్మ పండుగ ● బతుకమ్మ ఆడుతూ సందడి చేసిన ఆర్య వైశ్య మహిళలు

● బతుకమ్మ ఆడిన సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : రవీంద్రభారతిలో బతుకమ్మ సంబురాలు ఘనంగా కొనసాగుతున్నాయి. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు ప్రతిరోజూ సాంప్రదాయ వైభవంతో సందడిగా సాగుతున్నాయి. బుధవారం రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం అధ్యక్షురాలు కలువా సుజాత ఆధ్వర్యంలో జరిగిన నాలుగవ రోజు బతుకమ్మ వేడుకల్లో మహిళలు విశేషంగా పాల్గొని ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాడుతూ సంబరాల్లో భాగమయ్యారు. మహిళలతో తాళం పట్టి అడుగులు వేసిన వారు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తుందని అలేఖ్య పుంజాల పేర్కొనగా, మహిళల ఉత్సాహమే ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా విశిష్టంగా నిలబెడుతోందని వెన్నెల గద్దర్ అభిప్రాయపడ్డారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై డాక్టర్ సంధ్య విప్లవ్ "బతుకమ్మై తిరిగి వస్తాము.. పేరిట ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. తెలంగాణ అమరవీరుల గురించి ప్రస్తావిస్తూ సాగిన ఈ నాటకం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. సాయుధ పోరాటం నుంచి మలి దశ తెలంగాణ ఉద్యమం లో అసవులు బాసిన అమరులు ఇప్పుడు బతుకమ్మలై తిరిగి వస్తున్నారనే సందేశాన్నిస్తు నాటిక సాగింది.. ఈ కార్యక్రమంలో అలేఖ్య పుంజాల, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు హాజరై కళాకారిణి డాక్టర్ సంధ్య విప్లవ్ ను సత్కరించి అభినందించారు.

## టిజివో అసోసియేషన్ మహిళా విభాగం బతుకమ్మ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిజివో అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఈనెల 27వ తేదిన మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్లు మహిళా సంఘం కో-చైర్‌పర్సన్ ఏంజులారెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం వేడులకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టరేట్ లోని సర్వే అండ్ ల్యాండ్స్ కార్యాలయంలో టిజివో జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్‌తోకలి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రంలో టిజివో సెక్రెటరి ఎం.ఏ. ఖాదర్,అసోసియేట్ ప్రెసిడెంట్ జి. ఆశన్న, ఉపాధ్యక్షులు వి. శ్రీరామ్, భవాని,శృతి,లావణ్య,యాదమ్మ, రత్న,సాధిక,లక్ష్మి పరిమళ, నిర్మల, విజయలక్ష్మి,శ్రీలక్ష్మి,ఎం.డి. అనర్ ఉల్ హక్,కిరణ్,శేఖర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ హైదరాబాద్‌జిల్లా పర్యవేక్షణలో బుధవారం జిల్లా కార్యాలయం ప్రాంగణంలో బతుకమ్మ పండుగ సంబరాలుఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ,టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్తా,సెంట్రల్ జోన్ డి.సి.పి. శిల్పా శ్రీవల్లి,కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేకంగా బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను,ఉద్యోగుల సంక్షేమాన్ని,మహిళా సాధికారత గురించి ప్రత్యేకంగా పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్ష,కార్యదర్శి విక్రమ్‌కుమార్,కురాడి శ్రీనివాస్,నేతలు కె.వెంకటేష్,ఎం. సత్యనారాయణ,కె.శ్రీకాంత్, హరికృష్ణ, కె.ఆర్.రాజ్‌కుమార్,ఉమా,శైలజ,గీత, సుజాత,శ్రీనివాస్‌గౌడ్,శ్రీనివాస్‌తోపాటు వివిధ యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ పవర్ పీసీ మొట్టమొదటి ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రారంభం



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఉత్తర అమెరికాలో అగ్రగామి గేమింగ్ పీసీ తయారీదారు అయిన సైబర్ పవర్ పీసీ, భారతదేశంలో తన తొలి ఎక్స్‌పీరియన్స్ జోన్ను విశాల్ పెరిఫెరల్స్ భాగస్వామ్యంతో ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గేమర్‌లు, స్ట్రీమర్‌లు,కంటెంట్ సృష్టికర్తలు, పీసీ ప్రియులందరికీ ఉచితంగా అందుబాటులో ఉండేలా రూపొందించబడిన ఈ కేంద్రంలో, అధిక-పనితీరు గల సైబర్ పవర్ పీసీలను ఉపయోగించి వినియోగదారులు నిజమైన 'హ్యాండ్-ఆన్' అనుభవాన్ని పొంద వచ్చు న్నారు. ఈ జోన్ సాధారణ రిటైల్ ప్రదర్శన కాకుండా, పబ్ జీ పీసీ, వాలోరాంట్, కాల్ ఆఫ్ డ్యూటీ వంటి ప్రముఖ ఈస్పోర్ట్స్, ఏఏఏ శీర్షికలను ఆడేందుకు, అలాగే అడోబ్ ప్రీమియర్ ప్రో,బ్లెండర్ వంటి సృష్టికర్త సాఫ్ట్‌వేర్‌లను ప్రయత్నించడానికి ఒక వాస్తవ ఆట స్థలంగా పనిచేస్తుందన్నారు. మొబైల్ గేమర్‌లు పీసీ గేమింగ్‌ను అనుభవించడానికి, పెట్టుబడి పెట్టడానికి ముందు తెలుసు కోవడానికి ఇది తొలి అవకా శాన్ని అందిస్తుంద న్నారు. ఇటీవల పార్లమె ంటు ఆమోదించిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు,2025తో ఈస్పోర్ట్స్ చుట్టూ పెరుగుతున్న వృద్ధిని సైతం ఈ ఎక్స్‌పీరియన్స్ జోన్ సమలేఖనం చేస్తుందని వివరి ంచారు. దేశవ్యాప్తంగా ఔత్సాహి కులకు ఉత్తమ పీసీ గేమింగ్‌ను అందుబా టులోకి తీసుకురావాలని సైబర్ పవర్ పీసీ ఇండియా లక్ష్యంగా పెట్టుకుందని ప్రకటించారు.

## వనస్థలిలో ఘనంగా ప్రారంభమైన శ్రీ వారి బ్రహ్మోత్సవాలు



వనస్థళిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య ముఖ్య అతిధిగా హాజరై బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రభాత సేవ సహస్రనామార్చాన, శ్రీ వారి కళ్యాణ మహోత్సవం, స్వామి వారిని శేష వాహనంపై త్రివేది ఉత్సవం, అఖండ దీపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నూతన కమిటీ ఏర్పాటు

### కార్మికుల సమస్యలు, సంక్షేమం కోసం సంఘం ముందుకు సాగుతుంది



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలో ఉన్నటువంటి రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం రిజిష్టర్డ్ నెంబర్ 3831/99 ప్రధాన కార్యదర్శి బి. అనంతయ్య సమక్షంలో నూతన కమిటి ఏర్పాటు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాలరాజ్, నాగర్ కర్నూల్ కార్యదర్శి అబ్బ శ్రీనివాసులు, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు సనగలి జైపాల్‌రెడ్డి, ఇబ్రాహింపట్నం మునుగోడు అధ్యక్షులు దండుగుల రాజు, అబ్దుల్లాపూర్‌మెట్టు మండల అధ్యక్షులు గెండు రంగయ్య, కార్యదర్శి ముదంగుల శివశంకర్, చౌటుప్పల్ అధ్యక్షులుగా బొజ్జ స్వామిలను ఎన్నుకున్నారు. వై. శ్రీనివాస్, ఎస్. మహేష్, మార్ల నర్సింహ్మ తదితర కార్మిక నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో జాతీయ నాయకులు మాట్లాడుతూ నేడు సమాజంలో అతి కీలకమైన భవన నిర్మాణ కార్మిక రంగంలో కార్మికుల సమస్యలు అనేకం ఉన్నాయని, పనిచేసేచోట కార్మికులకు సరైన వేతనం దక్కక పోవడం, తగిన బధ్రతా ఏర్పాట్లు లేక పోవడం లాంటి సమస్యలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం ముందుకు సాగుతుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ఐక్యమత్యంతో ఉండి కార్మికుల సంక్షేమం కోసం పోరాడే జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం పటిష్టత కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్మిక నాయకులు తెలిపారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఘనంగా కవి సమ్మేళనం వేడుకలు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః రాజస్తాని ప్రగతి సమాజ్,ఎగ్జిబిషన్ సోసైటీల సంయుక్త ఆధ్వర్యంలో 53వ రామాయణ మేళా ఉత్సవంలో భాగంగా నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో కవి సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రూబీ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యంగ్య కవి వేణుగోపాల్ భట్టడ్, పండిత్ రామకృష్ణ పాండేలు కవి సమ్మేళనంను నిర్వహించగా, రామాయణ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి ప్రత్యేకంగా కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. మోహన్ గుప్తా,జన్మత్ భాయ్ పటేల్, మేఘా రాణి, డా. భగవంత్‌రావు,మహేంద్ర వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్రెపోస్ నాన్ బ్యాంకింగ్ సేవలు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అబ్రెపోస్ పేరుతో వ్యవహరించబడుతున్న అబ్రెపోస్ ఫైనాన్షియల్ %ఢ% టెక్నికల్ సర్వీసెస్ లిమిటెడ్ – నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, వాటాదారుల 33వ వార్షిక సాధారణ సమావేశం ఈ రోజు హైదరాబాద్ లో జరిగింది. 33 సంవత్సరాల క్రితం ఆంధ్రాబ్యాంకులో రిటైరయిన విశ్రాంతి ఉద్యోగులు, వారి అనుభవం సామర్థ్యం సమాజానికి ఉపయోగపడడం కోసం, తద్వారా నిరుద్యోగులైన యువతకు ఉపాధి కల్పించడం కోసం – 'ఆంధ్రా బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రాజెక్ట్ ఆఫ్ సెల్ఫ్ ఎంగేజ్ మెంట్' (అబ్రెపోస్) ఏర్పాటు చేశారు. వాటాదారుల సమావేశం లో ఆ సంస్థ చైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కంచినాథం సత్యప్రసాద్ మాట్లాడుతూ 2024–2025 ఆర్థిక సంవత్సరానికి గాను వాటాదారులకు 10 శాతం డివిడెండ్ ప్రకటించారు. కంపెనీ ప్రారంభం నుండి ఇప్పటివరకు వాటాదారులకు నిరంతరంగా ప్రతి సంవత్సరం సగటున 10 శాతం డివిడెండ్ లభిస్తో%శీ%దని అన్నారు. ప్రస్తుతం కంపెనీ చెల్లించిన మూలధనం రూ.3.42 కోట్లు కాగా రిజర్వులు రూ.1.27 కోట్లు అని తెలియజేసారు. రిజర్వ్ బ్యాంకు నిర్దేశకాలకు అనుగుణంగా %ఖ్ప్రశీతీఱం౧% మూలధనాన్ని %ఓీతీఒష్ఠ% 2027 సంవత్సరానికి %=౦.10 ఎతీ% కు పెంచాలని, ఐతే ఈ లక్ష్యాన్ని మార్చ్ 2026 నాటికే చేరుకోవాలని తమ కంపెనీ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలియచేసారు. లబ్ధిదారులకు తమ కంపెనీ నుండి ఇప్పటివరకు 4 కోట్ల రూపాయల ఋణం లభించిందని చెప్పారు. భవిష్యత్తులో ఈ కంపెనీ వాటాదారుల ప్రోత్సాహం తో ఉన్నత ప్రమాణాలు సాధించగలదని అన్నారు. ఈ సమావేశంలో కంపెనీ డైరెక్టర్లు కే శ్రీనివాసరావు, హెచ్ శేషగిరిరావు, సంధ్యాల సూర్యనారాయణ, సి హెచ్ గోపాలకృష్ణ, ఎల్ ఎస్ ఆర్ మూర్తి, వి వి శ్రీనివాసరావు, ఎం వరదరాజన్, కె రాంచందర్, ఇంకా వాటాదారులు –అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లులు మాల్‌లో 60 శాతం డిస్కౌంట్ సేల్

## ప్రతి గంటకూ బహుమతులు గెలుచుకునే ఛాన్స్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : లులు మాల్ రెండో వార్షికోత్సవం, దసరా పండగ సందర్భంగా హైపర్ మార్కెట్, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వస్తువులు, గృహోపకరణాలపై 60 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు జనరల్ మేనేజర్ విమేష్ తెలిపారు. అంతే కాకుండా ప్రతి గంటకూ బహుమతులు గెలుచుకోవచ్చని చెప్పారు. బుధవారం మాల్ లో రెండో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లులు మాల్ రెండో వార్షికోత్సవం జరుపుకోవడం గర్వంగా ఉందని జీఎం విమేష్ అన్నారు. మాల్ ఆరంభించిన కొద్ది కాలంలో అందరికీ ఫేవరేట్ స్పాట్ గా మారిందని చెప్పారు. ఇది వినియోగదారులు, హైదరాబాద్ నగర ప్రజల సహకారం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. లులు హైపర్ మార్కెట్ లో సవరించిన జీఎస్టీ (జీఎస్టీ 2.0) అమల్లోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఆ ధరల ప్రకారం వస్తువులు విక్రయిస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. రెండో వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాల్ అసిస్టెంట్ మేనేజర్ సంగ్రామ్ తెలిపారు. మాల్ దినదినాభివృద్ధి చెందుతోందని, జుడియో, స్టైల్ యూనియన్ వంటి బ్రాండ్లు మాల్ లో ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ నగర ప్రజలకు ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభవాన్ని అందించడం కొనసాగిస్తామని వివరించారు.

**షాప్ అండ్ విన్ కంటెస్ట్ ...** లులు మాల్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా షాప్ అండ్ విన్ కంటెస్ట్ నిర్వహిస్తున్నారు. కనీసం రూ. 2999 కొనుగోలు చేసిన కస్టమర్లు ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోవచ్చు. 2 టొయోట గ్లాంజా కార్లు, 2 హార్లీ డేవిడ్ సన్ బైకులు, 3 రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటీలు, ఐఫోన్ 14 తో పాటు ఎయిర్ పాడ్స్, 5 స్మార్ట్ టీవీలు (43 ఇంచులు), 5 ప్లే స్టేషన్, 5 సౌండ్ బార్స్, రూ.లక్ష విలువ చేసే స్వా డైమండ్స్ వోచర్లు లక్కీ డ్రా ద్వారా గెలుపొందవచ్చు. అక్టోబర్ 20వ తేదీ వరకు ఇది అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, బయింగ్ మేనేజర్ సఫరుద్దీన్, హైపర్ మార్కెట్, మాల్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్లు ఫణి, విక్రమాదిత్య, ఆశిల్ పాల్గొన్నారు.

# భవాని మాత ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి : జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి మేజర్ న్యూస్, : భవాని మాత కృప ప్రజల అందరిపైన ఉండాలని సీనియర్ జిల్లా గణేష్ నేత ఆకాంక్షించారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో దేవి నవరాత్రుల సందర్భంగా ఎన్టీఆర్ నగర్లో పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారేళ్ల శ్రీనివాస్, బోయ కిషన్ ,యాదగిరి, తోపాటు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారి వివిధ రూపాలకు పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలవడం ఈ పూజా కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు . ఈ కార్యక్రమంలో సందీప్, నాగరాజు, మల్లేష్, సాయి, రాజు, శ్రీను, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు



# అక్కినేని 101వ జయంతి వేడుకలు!!- కిన్నెర మద్దాళి రఘురాం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కిన్నెర మద్దాళి రఘురాం ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి వేడుకలు త్యాగరాయ గానసభలో నిర్వహించారు.తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా– శీర్షికన అక్కినేని పాటల సినీ సంగీత విభావరి జరిగింది. అర్చన వెంకటేశ్వర రావు డా. ఏ.నాగేశ్వర రావు అఖిల శైలజ గంటి రామకృష్ణ పాటలను మధురంగా ఆలాపించారు.ఎస్వీ రామారావు వ్యాఖ్యానం అందించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# వినియోగదారులకు స్థిరమైన ఆదాయం లక్ష్యం

## – పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ 5: వినియోగదారులకు స్థిరమైన ఆదాయం అందించడం తమ లక్ష్యమని పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ తెలిపారు. అందులో భాగంగా ఫిక్స్ ఇన్‌కమ్ ఇన్స్ట్రుమెంట్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. మా దీర్ఘకాలిక లక్ష్యానికి అనుగుణంగా సమగ్రంగా ఆర్థిక శ్రేయస్సు సదుపాయాలు అందించనున్నామని పేర్కొన్నారు. పైసాబజార్ యాప్‌లో వినియోగదారులు ఫిక్స్ డిపాజిట్స్ విభిన్న ఎంపికలను తనిఖీ చేయవచ్చన్నారు. ఈ ఎంపికల్లో బజాజ్ ఫైనాన్స్, సూర్యోదయ్ బ్యాంక్, శివాలిక్ ఎస్ఎఫ్ బ్యాంక్, స్లైస్ ఎస్ఎఫ్ బ్యాంక్, ఉత్కర్ష్ ఎస్ఎఫ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, సౌత్ ఇండియన్ బ్యాంక్ ఉన్నాయన్నారు. పైసాబజార్‌లో మొత్తం ఇన్వెస్ట్‌మెంట్ ప్రయాణం పూర్తి డిజిటల్ గా, సులభతరంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ బాండ్స్ 13.25 శాతం వరకు రాబడి అందించే అవకాశం ఉందన్నారు. అధిక రాబడిని ఆశించే ఇన్వెస్టర్ల కోసం, పైసాబజార్ వ్యక్తిగత సలహాలను కూడా అందిస్తోందన్నారు. సెబీ నియమిత అనలిస్టుల ద్వారా సవివరంగా పరిశీలించబడినవన్నారు. ఇవి వినియోగదారులకు నిర్దిష్ట ఇన్వెస్ట్‌మెంట్ థీమ్‌లకు అనుగుణంగా సెక్యూరిటీస్ బాస్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి సహాయపడతాయని తెలిపారు. వినియోగదారుల జీవితకాల విలువను బలపరుస్తుందన్నారు. స్థిరమైన బిజినెస్ మోడల్‌ను సృష్టిస్తుందన్నారు. ముఖ్యంగా 'న్యూ–టు–క్రెడిట్' తక్కువ సర్వీసు అందించిన విభాగాల అవసరాలు తీర్చడం లక్ష్యమన్నారు. వీరిలో చాలా మంది ఫార్మల్ క్రెడిట్ వ్యవస్థల్లో లేకపోవడం సాధారణమైన విషయం అన్నారు. టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, వినియోగదారుల అవగాహనను వినియోగిస్తూ లక్షల సంఖ్యలో ప్రజలను ఆర్థిక ప్రధాన వ్యవస్థలోకి తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు.

# స్వాభిమాన బతుకమ్మ !!:



తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం హిమబిందు ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందయ్య విజ్ఞానకేంద్రం వద్ద మహిళలు బతుకమ్మ ఆడారు. పాటలు. పాడారుస్వేచ్ఛ సమానత్వం, స్వాభిమానం ప్రతీకగా ఈ బతుకమ్మ వేడుకలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్ .**

# బతుకమ్మ ర్యాలీ



పీపుల్స్‌ప్లాజా బతుకమ్మ సంబరాల్లో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు.రాంనగర్ డివిజన్ నుండి బీఆర్ఎస్‌పార్టీ మహిళాకార్యక ర్తలు , బీఆర్ఎస్ నేతలు ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నేత ముఠాజయసింహ ప్రారంభించారు**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీదల బస్తీ దసరా నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలగూడా పోలీసులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే ఊపిరితిత్తులను కాపాడుకోవాలి

**- అంతర్జాతీయ ఊపిరితిత్తుల దినోత్సవసెప్టెంబర్ 25 - డా.శుభకర్ నాదేళ్ల, కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా ఊపిరి తిత్తులు ఆరోగ్యంగా ఉండాలి. మనిషి జీవనంలో ఊపిరి ఉంటేనే మనుగడ కొనసాగుతుంది. మన ఊపిరితిత్తులు శరీరానికి ఆక్సిజన్ ఇచ్చే ముఖ్యమైన అవయవాలు. గాలిలో ఉన్న ధూళి, పొగ, కలుషిత పదార్థాలు మరియు బ్యాక్టీరియా, వైరసులు నేరుగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతాయి. ప్రపంచం లో సుమారు 90% మంది కలుషితమైన గాలిని పీలుస్తున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా చేసిన మనిషి ఆరోగ్య ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందుకనే ప్రతి ఒక్కరికీ ఊపిరితిత్తుల గురించి అవగాహన ఉండాలి. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న అంతర్జాతీయ ఊపిరితిత్తుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని 2019లో ప్రారంభించారు.

దీని ప్రధాన ఉద్దేశం : ఊపిరితిత్తుల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం, ఊపిరితిత్తుల వ్యాధుల భారాన్ని తగ్గించడ. ఈ సంవత్సరం థీమ్ "ఆరోగ్యంగా ఉండాలంటే, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలి!"

ఊపిరితిత్తుల వ్యాధులు %-% ఒక పెద్ద సమస్య

అస్తమా,సీఓపిడి, క్షయ వ్యాధి(టీబీ), ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి వ్యాధులు చాలా మందిని బాధిస్తుంటాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్ల ప్రపంచంలోనే అత్యధికంగా మరణాలకు దారితీస్తున్న క్యాన్సర్. హైదరాబాద్ లో చాలా వాయి కాలుష్యం వల్ల అనేక మంది తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలతో ఓపికి వస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా రోగుల సంఖ్య నానాటికి పెరుగుతూనే ఉంది. ఫ్యాక్టరీలలో పని చేసే వారు నేరుగా కలుషితమైన గాలిని పీల్చుతున్నారు. కావున వారు పని చేస్తున్న ప్రాంతంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన గాలి అందడం లేదు. కాబట్టి చిన్నారులను ఖచ్చితంగా పార్కులకు తీసుకవెళ్లాలి.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి: మీరూ మీ చుట్టూ ఉన్నవారు పొగ తాగడం మానేయండి. శుభ్రమైన గాలిని పీల్చే ప్రయత్నం చేయండి, మాస్క్ ధరించండి, మొక్కలు నాటండి, రోజూ నడక లేదా వ్యాయామం చేయండి, మంచి ఆహారం తినండి, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలి. ఫ్లూ,నిమోనియా వాక్సిన్లు వేయించుకోండి. దగ్గుతున్నప్పుడు చేతితో నోరు మూయడం లాంటి శుభ్రతా అలవాట్లు పాటించండి. ప్రాసెసింగ్ ఫుడ్స్, వేయించిన పదార్థాలను తీసుకోవద్దు. నీరు ఎక్కువగా తాగాలి. ఇన్హేలర్ ఔషధాల అందుబాటు పెంచడం, సీఓపిడి, అస్తమా బాధితులకు ఇన్హేలర్ చాలా అవసరం. ఇన్హేలర్ గురించి ఉన్న అపోహలు తొలగించి, ప్రజల్లో అవగాహన పెంచాలి. దీనికి ప్రభుత్వాలు, ఎన్జీవోలు కలిసి పని చేయాలి.

# నిబద్ధతతో ప్రగతి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్:వృత్తిలో నిబద్ధత అంకిత భావం తో పని చేసిన వారికి గుర్తింపు గౌరవం లభిస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై శృతి లయ ఫౌండేషన్,సీల్ వెల్ కార్పొరేషన్ నిర్వహణ లో విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వర రావు జయంతి పురస్కరించుకొని అక్కినేని మీడియా విశిష్ట ప్రతిభా పురస్కారాలు ప్రదానోత్సవం సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న వివేక్ వెంకటస్వామి పాల్గొని పురస్కారాలు నవ తెలంగాణ బసవపున్నయ్య, బిగ్ టి వి అశోక్ కుమార్,నమస్తే తెలంగాణ కె కృష్ణ ప్రసాద్ 10టి వి డిజిటల్ శివ రామ ప్రసాద్ పాప్ కార్న్ మీడియా హేమసుందర్ రావు,సాక్షి టి వి అంజలి రెడ్డి, వి 6 చంద్రిక , టి వి 9 నిషిత,10 టీవీ ధన లక్ష్మి లకు బహుకరించి మాట్లాడారు ఎంతో ఒత్తిడి తో మీడియా రంగం లో పని చేస్తూ ప్రజల అభిమానం పొందుతున్న వారిని సత్కరించడం ముదావహం అన్నారు అక్కినేని నాగేశ్వర రావు అన్నపూర్ణా స్టూడియో ప్రారంభ సందర్భంగా తమ తండ్రి వెంకట స్వామి సహకారం అందించారనీ గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు ఎస్ వి సూర్య ప్రకాష్ రావు కు అక్కినేని జీవిత సాఫల్య పురస్కారం అందించారు జర్నలిస్ట్ రఫీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాధారణం గా జర్నలిస్ట్ శ్రమను గుర్తించరని అన్నారు స్పందన తెలుపుతూ బసవపున్నయ్య జర్నలిస్టు సమాజం లో రుగ్మతలు వెలికి తీయడం వారి బాధ్యత అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధత తో పనిచేస్తున్నవారికి అవార్డ్స్ ప్రదానం చేస్తున్నాము అని తెలిపారు వేదిక దైవజ్ఞ శర్మ అనూహ్య రెడ్డి కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు వేదిక పై ప్రముఖ గాయని ఆమని జన్మ దిన వేడుక గాయని గాయకులు జరిపారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు వెచ్చించాం

**▶▶ సిసి రోడ్ల నిర్మాణం కోసం 3 కోట్ల 45 లక్షల రూపాయల నిధులు ▶▶ సచివాలయనగర్ కాలనీ వాసుల సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్దే ధ్యేయంగా కోట్ల రూపాయలు నిధులు తెప్పించి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, కేవలం సిసి రోడ్ల నిర్మా ణం కోసం 3 కోట్ల 45 లక్షలరూపాయలు వెచ్చించామని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వివరించారు. డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో 83లక్షలు, పద్మావతీ కాలనీలో 22 లక్షలు, రంగారెడ్డి కాలనీలో 35 లక్షలు, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ కాలనీలో 11.50 లక్షలు, ఫేస్-1లో 19.50 లక్షలు, సిరిపురం కాలనీలో 37 లక్షలు, సచివాలయనగర్ కాలనీలో 64లక్షలు, ఎన్జీఓస్‌కాలనీలో 21.60 లక్షలు, ఆఫీసర్స్ కాలనీలో 34లక్షల రూపాయలు నిదులు వెచ్చించి సిసి రోడ్లు వేయించామని తెలిపారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించిన జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ ఆర్ వి కర్ణన్, జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌లకు కార్పోరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిదిలోని శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని వెల్లడించారు. అనంతరం సచివాలయనగర్ కాలనీలో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పోరేటర్ లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మాణం కోసం 64 లక్షల రూపాయల నిదులు మంజూరు చేయించినందుకు కాలనీ వాసులు కార్పోరేటర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన




కార్యదర్శి బాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కూర్మారావు, చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ పోరం అధ్యక్షులు బసవయ్య, ప్రధాన కార్యదర్శి నరసరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంత్, కాలనీ సభ్యులు గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, రవికుమార్, సూర్యనారాయణ, హరీష్, శ్రీధర్‌కుమార్, యాదయ్య, రవికుమార్, నరసింహారెడ్డి, చందు, జనార్ధన్‌రావు, హరగోపాల్, విజయ్, ఫణిరాజ్, సీతారాం, సుదీర్‌కుమార్, విజయలక్ష్మి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ బిజెపి కార్యదర్శి విష్నువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ళ బాలుడు అదృశ్యం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ 13ఏళ్ళ బాలుడు తప్పిపోయిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎం.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.... లోయర్ ధూల్‌పేట్ సీత్లామాతా దేవాలయం ఏదురుగా టి. విజయ్‌కుమార్ అనే వ్యక్తి నివస్తున్నాడు. అతనికి విరాట్,కిరవ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారని,వారిలో టి. విరాట్ అనే 13 ఏళ్ళ బాలుడు ఏనిమిదవ తరగతిలో చదువుతున్నాడు. ఈనెల 23వ తేదిన మధ్యాహ్నాం విరాట్ ఇంటివద్దనుంచే కనిపించకుండ పోవడంతో, బాలుడి తండ్రి విజయ్‌కుమార్ తన కుమారుడు కనిపించడంలేదంటూ బుధవారం పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. విరాట్ తప్పిపోయిన సమయంలో పసుపు రంగు టీ షర్ట్,నల్లని షర్ట్‌ను ధరించినట్లు,ఇతనికి హిందీ,ఇంగ్లీషు భాషాల్లో మాట్లాడుతానని,ఎత్తు 4.8 ఏత్తు,ఛామన ఛాయ గుండ్రని ముఖం కాస్త నల్లగా ఉంటాడని,ఇతను తప్పిపోయిన సమయంలో బ్లాక్ కలర్ స్కూల్ బ్యాగ్‌లో అదనంగా ఒక జత స్కూల్ యూనిఫారంకూడ ఉన్నట్లు బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని ఇన్‌స్పెక్టర్, తప్పిపోయిన బాలుడి ఆచూకి తెలిసిన వారు పూర్తి వివరాలకు ఫోన్ 8712660493చ8712660497అనే నెంబర్లను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఈ కేసును ఎస్.ఐ. శృతి ఆధ్వర్యంలో ధర్యాప్తు చేస్తున్నారు.

## భారీ వర్షాలతో ఆర్టీసి కాలనీలో పొంగిన డ్రైనేజీలు

**▶▶ కాలనీ వాసుల విన్నపంతో కాలనీని సందర్శించి సమస్యను పరిశీలించిన చింతల రవికుమార్ ▶▶ ఎమ్మెల్యే దేవిరెడ్డి సహకారంతో మురుగు సమస్యకు పరిష్కారం**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్టీసి కాలనీలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల మూలంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు పొంగి కాలనీ వీధుల్లో మురుగు నీరు పొంగి పొర్లుతుంది. ఈ విషయాన్ని కాలనీ వాసులు వనస్థలిపురం డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్‌కు వివరించారు. విషయం తెలుసుకున్న చింతల రవికుమార్ కాలనీని సందర్శించి అట్టి సమస్యను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. దీంతో అధికారులు అట్టి ప్రదేశానికి గల్పర్ వాహనం తో మురుగు నీటిని ఎత్తివేయించారు. సిల్ట్ యంత్రం కూడా తీసుకువచ్చి డ్రైనేజీలో సిల్ట్‌ను ఎత్తివేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు బిఆర్‌ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్‌కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కాలనీ అధ్యక్షులు ఆర్. ముకుందరాజ్, పాపిరెడ్డి, సృజన్‌కుమార్, టి. వెంకటేష కె. అరుణ్‌కుమార్, క్రాంతి, ప్రవీణ్, సూర్యప్రకాష్, సురేష్, హాజి, అనిల్‌కుమార్, భాస్కర్‌శర్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కాంట్రాక్ట్ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.30లక్షల ఆర్థిక సహాయం-ఊదరి గోపాల్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జిహెచ్‌ఎంసి పరిధిలో కాంట్రాక్టు ప్రతిపాదనకింద పనిచేస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే ,ఆ కుటుంబానికి బల్దియా తరపున రూ.30లక్షల ఆర్థిక సహాయాన్ని అందించే విషయమై,స్టాండింగ్ కమిటీ సమావేశంలో కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ఆమోదించడం ఎంతో చారిత్రాత్మకమైన నిర్ణయంఅని,గ్రేటర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు ఊదరి గోపాల్,ప్రధాన కార్యదర్శి బి. నర్సింగ్‌రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ బి. కరుణాకర్‌లు పేర్కొన్నారు. బుధవారం గోపాల్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు కమీషనర్ ఆర్.వి. కర్ణన్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన సామూహిక గణేష్ నిమజ్జనం రెండో రోజు అనసూయ అనే బల్దియా కార్మికురాలు లారీ ప్రమాదంలో చనిపోవడంతో, ఈ విషయాన్ని కమీషనర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా కమీషనర్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో యూనియన్ ఇచ్చిన ప్రతిపాదనను ఆమోదించడంతో ఒక్కసారిగా కార్మికుల్లో ఆనందోత్సవం పెల్లుబీకిందన్నారు. ఈ సందర్భంగా కమీషనర్‌కు యూనియన్ తరపున,కార్మికుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఊదరి గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్,హనుమంత్‌రావు, సురేష్ పాల్గొన్నారు.



హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప దేవాలయలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి గా భక్తులకు దర్శనమిచారు. చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, బ్రహ్మశ్రీ రమణ గురు స్వామిలు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కసి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ డైరెక్టర్ సద్ది సందీప్ రెడ్డి, విజేశ్వర్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, రఘునందన్ రెడ్డి, సూర్య ప్రకాష్ గుప్తా, మిరియాల అంజయ్య గుప్త, మణపాల్ రెడ్డి, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :

# మీరందించిన విజయం మరింత బాధ్యతను పెంచింది



## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : మీరందించిన విజయం మరింత బాధ్యతను పెంచిందని, గణేష్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గణేష్ నగర్ లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పైప్ లైన్ సామర్థ్యం పెంపు, చౌరస్తాలో హై మాక్స్ వీధి దీపాల ఏర్పాటు, శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల మార్పు, నాలాలో పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గత 12 ఏళ్ల కాలంలో గణేష్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మౌలిక వసతులు కల్పించామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల సామర్థ్యాన్ని అభివృద్ధి పరచాలని, కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూన పారిజాత గౌరీష్, మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహా, ఈఈ లక్ష్మీ గణేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్, వివిధ విభాగాల అధికారులు, గణేష్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శరత్ కుమార్ గౌడ్, అడ్వైజర్స్ వెంకటయ్య, కృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్ గుప్తా, బాలకృష్ణ, కుమార స్వామి, సంజీవ రెడ్డి, రాజేందర్, సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ చారి, ప్రవీణ్ కుమార్ చారి, వైస్ ప్రెసిడెంట్ సోమేష్ పటేల్, రామకృష్ణ పటేల్, శ్యామ్ సుందర్ రావు, నరసింహులు, అశోక్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాయి కుమార్, కోశాధికారి బండారి శ్రీనివాస్ పటేల్, నాగ రమ్య, జాయింట్ సెక్రటరీ యుగంధర్ గౌడ్, జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ లతో ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు బాపు నరసింహా రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే గాంధీ బుధవారం సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి,ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు. అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెప్రా ,ఏసిపి వెంకటరమణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లను వేగవంతంచేసి పూర్తి చేయాలి

## హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: అక్టోబరు,2వ తేదిన నిర్వహించనున్న గాంధీ జయంతి వేడుకలకు ఏర్పాట్లను సంబంధిత అధికారులందరు సమన్వయంగా వ్యవహరించి,నిర్దేశించిన సమయంలోపు పూర్తి ఏర్పాటు చేయాలని హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ అన్నారు. బుధవారం లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లోని మ్యూజియం హాల్‌నందు,అక్టోబరు,2న బాపూఘాట్‌లో నిర్వహించే గాంధీ జయంతి వేడుకలకు చేపట్టవల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతోకల్సి ఆర్డీవో కె. రామకృష్ణ ప్రత్యేకంగా సమీక్షించి బాపూఘాట్ ప్రాంతం పరిసర ప్రాంగణాన్ని పూర్తి పరిశీలించి,అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు,సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ప్రముఖులు,ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని బాపూఘాట్‌లో ఘనంగా నివాళులు అర్పించి,మ్యూజియం హాల్‌ను సందర్శిస్తారన్నారు. సంబంధిత శాఖల అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, శాఖలవారిగా కేటాయించిన పనులను ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకుని,అధికారులందరు సమన్వయంతో వ్యవహరించి, ఈనెల 29వ తేదివరకు ఏర్పాట్లను పూర్తిచేసి,అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఈ వేడుకల్లో పారిశుధ్య పనులు, నిరంతరం విద్యుత్ ,త్రాగునీరుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ల ఏర్పాటు చేయాలని,బారికేడ్స్,మెడికల్ స్టాల్స్‌తోపాటు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, మీడియా పాయింట్, సౌండ్ సిస్టం,పోలీస్ బందోబస్తు,వాటర్‌ప్రూఫ్,షామియానాల ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. బాపూఘాట్ కూడలివద్ద అధికంగా ట్రాఫిక్ ఉండే



ప్రాంతం కావడంవల్ల,ట్రాఫిక్ సమస్యలు లేకుండ తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను సూచించారు. ఈనెల 30వ తేదిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా బాపూఘాట్‌ను సందర్శించి,అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా డి.ఎం.సి. సైపుల్లా, గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య,హార్టికల్చర్ ఏ.డి. రాధాకృష్ణరావు,టూరిజం ఈ.ఈ. అజయ్,జనరల్ మేనేజర్ కె. నాథన్,జలమండలి మేనేజర్ రమేష్, లంగర్‌హౌజ్ సి.ఐ. వెంకటరాములు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ భాను ప్రతాప్,ఆర్.అండ్ బి. ఈ.ఈ. పూనం,వైద్య,విద్యుత్,విద్యా,బల్దియాతోపాటు వివిధ శాఖల అధికార,సిబ్బంది పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



ఉప్పల్, మేజర్‌న్యూస్: : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న RCC బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. MLA ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ AE స్రవంతి, స్థానిక నాయకులు కట్ల భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, బాబు, అజీమ్, శ్రీమన్నారాయణ, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రాముఖ్యత ఉందని, భక్తితో నిర్వహించే ఉత్సవాలను ప్రోత్సహించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడాలోని చారిత్రాత్మక కట్టమైసమ్మ దేవాలయం, టీఆర్‌టీ క్వార్టర్స్ సమీపంలోని కనకదుర్గ సమేత ఉప్పలమ్మ దేవాలయ నిర్వాహకులు బుధవారం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, నిర్వాహకులు పాల్గొన్నారు.



# గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం

● మహిళలతోనే బలమైన కుటుంబం : ఏకే మురుగేష్,మాజీ కార్పొరేటర్ ● కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ సీని యర్ నేత తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో వివిధ కాలనీలకు చెంది న గర్భిణీ మహిళలకు సామూహిక సీమం తం కార్యక్రమం నిర్వహించారు. దుర్గానగర్, దొడ్లబస్తి , ప్రశాంత్ నగర్ కాలనీలకు చెందిన 50 మంది గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం జరిపారు. ఈ సందర్భంగా సంప్రదాయ ప్రకారం గర్భిణీ మహిళలకు మురుగేష్ చేతుల మీదుగా చీర,జాకెట్ పంపిణీ చేశారు.

**మహిళలతోనే బలమైన కుటుంబం: ఏకే మురుగేష్**

.. మహిళలతోనే బలమైన కుటుంబం ఏర్పడుతుందని మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నేత ఏకే మురుగేష్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయ వంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆరో గ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడం కోసం అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక ఆరోగ్య కార్యక్ర మాల ను ప్రవేశ పెట్టి అమలు చేయడం జరిగింద న్నారు. గ్రేటర్ లో డివిజన్ ల వారీగా బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారని తెలిపారు. యుపీహెచ్ సీ సెంటర్ లతో పాటు మల్కాజ్ గిరి లోనే జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్యం కొరకు కేసిఆర్ న్యూట్రి షన్ కిట్ అందజేశారని, నేడు ఇది అమలు లో లేక పోవడంతో గర్భవతులకు సరైన పోషకాలు కలిగిన ఆహారం అందడం లేద న్నారు. ఇకనైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గర్భ వతులకు న్యూట్రిషన్ కిట్ అందజేయాలని మురుగేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకురాళ్ళు వైశాలి, రంగమ్మ,లక్ష్మీఆనంద్, ఉమారెడ్డి, శారదా, సుబ్బ లక్ష్మీ, వసంత,కవిత, బాలమ ణి,సంతోషితో పాటు పార్టీ సీనియర్ నాయ కులు ఉమాపతి, ఇప్పల వెంకటేశ్, ఉపేందర్, నర్సింగ్, శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, సంతోష్, బాబూరావు, వెంకటేష్, మురళి, రాజేష్, భారత్,ములుగు మల్లేష్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# వరల్డ్ హార్ట్ డే అవగాహనకన్నా ఆచరణే రక్షణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్: వరల్డ్ హార్ట్ డే 2025 దగ్గరపడుతున్న ఈ సమయంలో భారతదేశంలో గుండె ఆరోగ్యంపై పెద్ద ప్రశ్న లేవనెత్తబడుతోంది మనకు గుండె ఆరోగ్యాన్ని కాపాడే అలవాట్లు తెలిసినా, వాటిని ప్రతిరోజూ పా టి స్తు న్నా వ రా ? ని ప్పు ణు లు చెబుతున్నదేమిటంటే, సమాచార లోపం సమస్య కాదుబీ సమస్య ఆచరణలో ఉంది. కూర్చున్న పనులు, అధిక ఒత్తిడి, ప్రాసెస్ చేసిన ఆహారాలపై ఆధారపడటం, పొగాకు వినియోగం ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఒకప్పుడు పెద్దవారికి మాత్రమే వచ్చే హార్ట్ అటాక్స్ ఇప్పుడు 40 ఏళ్లలోపు వారినీ వదలడంలేదు. డాక్టర్ ఎం. రామకృష్ణ రెడ్డి, శ్రీరామ్ హార్ట్ సెంటర్, హనుమకొండ మాట్లాడుతూ "వరల్డ్ హార్ట్ డే కేవలం క్యాలెండర్‌లోని రోజు కాదు, అది మనకు ఉన్న బాధ్యత గుర్తు. సరిగా తినడం, క్రమబద్ధమైన వ్యాయామం, తగినంత నిద్ర, ఒత్తిడిని నియంత్రించడం, పొగాకు మానేయడం ఇవన్నీ గుండెను రక్షిస్తాయని అందరికీ తెలుసు. కానీ సమస్య ఏమిటంటే, ఎక్కువ మంది మార్పులు చేయడాన్ని ఆరోగ్య సమస్య వచ్చేవరకు వాయిదా వేస్తారు. ప్రతి మిస్సైన చెకప్, ప్రతి సిగరెట్, ప్రతి జంక్ ఫుడ్ ప్యాకెట్ చివరికి గుండెపోటుకు దారితీస్తుంది" అని హెచ్చరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం వారానికి కనీసం 150 నిమిషాలు మితమైన వ్యాయామం అవసరం. కానీ భారతదేశంలో ఒక్క నలుగురిలో ఒకరే ఈ లక్ష్యాన్ని చేరుకుంటున్నారు. పనిభారం, వాహనాలపై ఆధారపడటం, మొబైల్ స్క్రీన్ సమయం పెరగడం వల్ల శారీరక చలనం తగ్గిపోతోంది. ఇది మరో "సైలెంట్ కిల్లర్"గా మారుతోంది. ఆహారపు అలవాట్ల విషయంలోనూ పరిస్థితి ఆశాజనకంగా లేదు. తాజా పండ్లు, కూరగాయలు, గింజలు, ధాన్యాలు, లీన్ ప్రోటీన్లు గుండెను బలపరుస్తాయి. కానీ ఉప్పు, చక్కెర, ట్రాన్స్‌ఫ్యాట్స్ అధికంగా ఉన్న ప్రాసెస్ చేసిన ఆహారాలు అధిక రక్తపోటు, ఊబకాయం, మధుమేహం లాంటి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. నిద్ర, ఒత్తిడి నియంత్రణ కూడా నిర్లక్ష్యం చేయబడుతున్న అంశాలు. తగినంత విశ్రాంతి లేకపోవడం, నిరంతర ఒత్తిడి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. యోగా, ధ్యానం, శ్వాస వ్యాయామాలు ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే మార్గాలుగా శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇంకా నిర్లక్ష్యం ఎక్కువగా ఎదురవుతున్న అంశం క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు. రక్తపోటు, కొలెస్ట్రాల్, చక్కెర స్థాయిలను సమయానికి తనిఖీ చేస్తే ముందే ప్రమాదాన్ని అరికట్టవచ్చు. కానీ చాలా మంది లక్షణాలు బయటపడే వరకు వేచి చూస్తారు. అప్పటికే విలువైన సమయం వృథా అవుతుంది. పొగాకు, మద్యం గుండెకు అతిపెద్ద శత్రువులు. అయినప్పటికీ భారతదేశంలో వీటి వినియోగం విస్తృతంగానే కొనసాగుతుంది. వైద్యుల ప్రకారం పొగ త్రాగడం పూర్తిగా మానేయడం, మద్యాన్ని పరిమితం చేయడం గుండెజబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది డాక్టర్ రెడ్డి చివరగా "వాస్తవ మార్పు జరగాలంటే వ్యక్తులు మాత్రమే కాదు, కుటుంబాలు, సమాజం మొత్తం కలిసి గుండెను కాపాడే అలవాట్లను ప్రతిరోజూ ఆచరించాలి. వరల్డ్ హార్ట్ డే కేవలం అవగాహనకు గుర్తు మాత్రమే, అసలు రక్షణ ఆచరణలోనే ఉంది" అని స్పష్టం చేశారు.

## సిమెన్స్ హెల్తీనీర్స్ స్కాన్‌జైటీ తగ్గించడానికి రోగులకు సాధికారత 'తెలిసి ఉంటే హాయిగా ఉంటుంది' అనే ప్రచారాన్ని ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సిమెన్స్ హెల్తీనీర్స్, మెడికల్ ఇమేజింగ్ స్కాన్‌కు ముందు, సమయంలో తర్వాత ప్రజలు అనుభవించే ఆందోళన, భయం లేదా బాధను పెంచే స్కాన్‌జైటీని పరిష్కరించడానికి 'తెలిసి ఉంటే హాయిగా ఉంటుంది' అనే ప్రచారాన్ని ప్రారంభించింది. మామోగ్రఫీ, ఎం ఆర్ ఐ, సి టి , పి ఈ టి సి టి స్కాన్‌ల వంటి డయాగ్నస్టిక్ ఇమేజింగ్ గురించి రోగుల్లో అవగాహన పెంచడం ఆందోళనను తగ్గించడం ఈ ప్రచారం లక్ష్యం. ఇంగ్లీష్ తొమ్మిది ప్రాంతీయ భాషలైన అస్సామీ, బెంగాలీ, హిందీ, గుజరాతీ, కన్నడ, మరాఠీ, మలయాళం, తమిళం, తెలుగులలో చక్కగా రూపొందించబడిన అవగాహన వీడియోల శ్రేణి ద్వారా, ఆధునిక ఇమేజింగ్‌పై మెరుగైన అవగాహనతో రోగులకు సాధికారత కల్పించడానికి ఈ ప్రచారం ప్రయత్నిస్తుంది, ఇటీవలి ఆవిష్కరణలు స్కాన్‌లను అందరికీ ఎలా మెరుగ్గా సౌకర్యవంతంగా చేశాయో హైలైట్ చేస్తుంది. సీమెన్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ హరిహర సుబ్రమణియన్ మాట్లాడుతూ, "ముందస్తు ఖచ్చితమైన రోగ నిర్ధారణ మెరుగైన ఫలితాలు, సకాలంలో చికిత్స జీవనశైలి వ్యాధుల ప్రభావవంతమైన నిర్వహణకు దారితీస్తుంది. ఆరోగ్య సంరక్షణ నిపుణులు, రోగులు, సంరక్షకులు చెప్పేది సంవత్సరాలుగా వినడం వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడం ద్వారా, వారి అవసరాలను నిజంగా తీర్చే పరిష్కారాలను అందించడానికి మేము ప్రయత్నిస్తాము. ఈ అవగాహన ప్రచారం ద్వారా, ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకురావడం విశ్వసనీయంగా మార్చడం అనే మా లక్ష్యాన్ని మేము పునరుద్ఘాటిస్తున్నాము, సలహా ఇస్తే, ప్రతి రోగికి సంరక్షకుడికి నమ్మకంగా ఇమేజింగ్ ప్రక్రియ ద్వారా వెళ్ళడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తాము." అధునాతన సాంకేతికత రోగి అనుభవాన్ని ఎలా మెరుగుపరుస్తుందనే దానిపై దృష్టి సారించడం ద్వారా, సిమెన్స్ హెల్తీనీర్స్ అందరికీ, ప్రతిచోటా, స్థిరంగా ఆరోగ్య సంరక్షణను అందించడంలో తన నిబద్ధతను నొక్కి చెబుతుంది.ప్రతి వీడియో సిరీస్ వివిధ స్కాన్ పద్ధతులలో సాంకేతికతను సరళమైన, సంబంధిత వివరణలుగా విభజించబడింది. ఈ 360–డిగ్రీల ప్రచారం డిజిటల్, ఆఫ్‌లైన్, మీడియా అదనపు కీలక ఛానెల్‌లలో సందేశం మరియు వ్యూహాన్ని సమగ్రపరచడం ద్వారా అన్ని టచ్‌పాయింట్‌లను కవర్ చేస్తుంది."తెలిసి ఉంటే హాయిగా ఉంటుంది" మీద అవగాహన వీడియోల పూర్తి సిరీస్ కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

## బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో కూకట్ పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశా : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గంను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిగారి తో కలిసి బాలానగర్ డివిజన్ పరిధి దిల్కుష్ నగర్ లో మహిళా మండలి బిల్డింగ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దశాబ్దలకాలంగా కలగానే మిగిలిపోయిన దిల్ కుష్ నగర్ వాసుల ప్రధానంగా మెయిన్ రోడ్డు నిర్మాణం.. అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజ్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకోగలిగామని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ముందుకు పడటం లేదని అన్నారు.. ప్రజలు ఇప్పటికే కేసీఆర్ పరిపాలన గుర్తు చేసుకుంటూ తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో ఉన్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యంగిరా దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గమ్మ తల్లి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ లో వెలసిన పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు విజయదశమి మహోత్సవంలో భాగంగా మూడవరోజు అయినా బుధవారం ప్రత్యంగిరా దేవి అమ్మవారు సింహాసనంపై కూర్చుని భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మల ఆధ్వర్యంలో ప్రత్యంగినీ దేవి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యంగిరా దేవి అమ్మను దర్శిం చుకున్నట్లయితే ఋణ బాధ నివారణ, ఉద్యోగ లాభమునకు స్థిరాస్తి అభివృద్ధి దుష్టశక్తి భయ నివారణ అష్టైశ్వర్య భోగభాగ్యాలు, రాజకీయ పదవీ ప్రాప్తి కలుగుతా యని అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలుకు ఋణ బాధ నివారణ, ఉద్యోగ లాభము స్థిరాస్తి అభివృద్ధి ప్రాప్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్, రాజమోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శిల్పారామంలో శరన్నవరాత్రి పూజలు, బతుకమ్మ సంబురాలు







మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ లోని శిల్పారా మంలో కొనసాగుతున్న నవ రాత్రి, బతుకమ్మ, దసరా ఉత్సవా లు,శారీస్ ఆఫ్ ఇండియా మేళాలో భాగంగా నృత్యకారులు ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి.సంగీత సిస్టర్స్ సంగీత కళ, రాజ్యలక్ష్మి బృందం లలిత పాటలు అలరించాయి. కిరణ్మయి బోనాల బృందం "నవత్మిక" కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శనలతో అలరించారు.సంచలన, సమ్మోహన, శృతి, స్వాతి, కృతి, తరుణిగా, అనన్య, స్తుతి కళ్యాణ్, హర్షిత, శరణ్య, సహస్ర, ద్రితి, తన్వి, సరయు మొదలైన వారు నవదుర్గలుగా నర్తించారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా శిల్పారామం మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

# యూసఫ్ గూడాలో పర్యటించిన జీహెచ్ఎంసి, హైడ్రా కమిషనర్లు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ తో కలిసి పరిశీలిం చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, సహాయక చర్యలపై ఆరా తీశారు. కృష్ణానగర్ లోనూ పర్యటించిన మంత్రులు భవిష్యత్ లో వరద రాకుండా ఉండేందుకు నాళాలు అభివృద్ధి బాధ్యతలు ఎస్ఎన్డీపీ కి అప్పగించినట్లు మంత్రి పొన్నం తెలిపారు.

## ప్రత్యేక ఆఫర్లతో హెచ్ ఎం ఫెస్టివల్ కలెక్షన్ ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: దీపావళి సందర్భంగా అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ హెచ్%&%ఎం ప్రత్యేక ఫెస్టివల్ కలెక్షన్‌ను ఆవిష్కరించింది. పురుషులు, మహిళలు, పిల్లల కోసం రూపొందించిన ఈ కలెక్షన్ ఆకర్షణీయమైన ఆఫర్లతో సెప్టెంబర్ 25వ తేదీ నుంచి హెచ్%ఢ%ఎం స్టోర్లలో, హెచ్ఎం. కాం , మింత్రాలో అందుబాటులోకి రానుంది. హెచ్ ఎం కాన్సెప్ట్ డిజైనర్ ఎలియానా మస్గలోస్ మాట్లాడుతూ, ఈ ఫెస్టివ్ కలెక్షన్ స్టైలిష్‌గా, ధైర్యంగా, జోష్‌తో కనిపించేలా ప్రత్యేకంగా రూపొందించబడిందని తెలిపారు. "మా కస్టమర్లు స్టైల్‌తో, ఆత్మవిశ్వాసంతో, ఆధునికంగా అద్భుతంగా కనిపించాలనే లక్ష్యంతో ఈ సిరీస్‌ను సిద్ధం చేశాం" అని ఆమె అన్నారు. ఇందులో మహిళల దుస్తులు: గ్లామర్ టచ్‌తో టైలర్డ్ పీస్‌లు, ఫిట్టెడ్ సెపరేట్స్, ఫ్లూయిడ్ ఈవెనింగ్ వేర్‌లు ప్రధాన ఆకర్షణ. క్రాప్డ్ షోల్డర్ టాప్స్, బాడీసూట్స్, డ్రేప్డ్ షేప్స్, సారీ ప్రేరణతో స్కర్ట్‌లు, ఫ్రింజ్ డ్రెస్‌లు, ఫ్లోయింగ్ మాక్సీ డ్రెస్‌లు లభ్యం కానున్నాయనీ అంతేకాకుండా హోమ్ డెకర్ హెచ్%ఢ%ఎం హోమ్ ప్రొడక్ట్స్‌లో ఎంబ్రాయిడరీ మోటిఫ్‌లు, యాంటిక్ గోల్డ్, ఫ్లోరల్ ప్యాటర్న్‌లతో కూడిన ప్రత్యేక డిజైన్లు అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు ఆభరణాలు %ఢ% చెప్పులు: బోల్డ్ మెటల్ కఫ్‌లు, స్టేట్‌మెంట్ చెవిపోగులు, ఆధునిక స్ట్రాపీ చెప్పులు ఫెస్టివ్ స్టైల్‌ను మరింత హైలైట్ చేస్తాయనీ ఏలియాన అన్నారు. సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్, కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్, ఖైరత్‌బాద్‌లోని ఇర్రం మంజిల్ మాల్‌లో ఈ కలెక్షన్ అందుబాటులో ఉంటుందన్నారు.

# మోడీ చెప్పింది ఒకటి చేసేది ఒకటి

**• దమ్ముంటే బిజెపి సమాధానం చెప్పాలి • కేంద్ర మాజీ మంత్రి,, కాంగ్రెస్ నాయకులు చింతా మోహన్**




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు మరిచిపోయారని కేంద్ర మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతామోహన్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ11 సంవత్సరాల క్రితం భారతదేశానికి రెండు హామీలు ఇచ్చారు. అయితే ప్రధానమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీలు మరిచిపోయారని విమర్శించారు. నల్లధనాన్ని తీసి, ప్రతి ఇంటికీ 15 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పారు. ఇప్పటి వరకు నయా పైసా ఇవ్వలేదు. సంవత్సరానికి రెండు లక్షల కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నాడు. 11 సంవత్సరాల కాలంలో 22 కోట్ల ఉద్యోగాలు రావాలి. ఇచ్చారా? హైదరాబాదులో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చేయని ప్రశ్నించారు.

ఎన్నికల వాగ్దానాలు అమలులో బిజెపి సంపూర్ణంగా విఫలమైందన్నారు. భారతీయ జనతా పార్టీ నిజాయితీ ఏదనీ ప్రశ్నించారు. భారత దేశంలో బ్యాంకులు ఉన్నాయి. ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేసిందన్నారు. గత 11 సంవత్సరాల బిజెపి పరిపాలనలో 14. 50 లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశారని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. పోనీ నిరుపేదలకు **ఏమైనా రుణమాఫీ చేశారా? జర్నలిస్టులకు రుణమాఫీ జరిగిందా?** .. దేశంలో ఉన్న కోటీశ్వరులకు రుణమాఫీ చేసిన ఘనత బిజెపికే దక్కింది. 100 కోట్లు పైబడిన, ఎం పి ఏ అయిన, కోటీశ్వరుల రుణాలను మాఫీ చేశారు. గుజరాత్ మార్వాడీలే ఎక్కువ మంది రుణ మాఫీ పొందారు. బ్యాంకు రుణాల మాఫీలో లక్ష కోట్ల అవినీతి జరిగింది. ఒక్క శాతం బ్యాంకు అప్పులు కట్టించుకుని, 99% రుణాలు మాఫీ చేశారు. ఈ శతాబ్ద కాలంలో %చీూూ% రుణ మాఫీ అతి పెద్ద స్కాం. 2 జి స్పెక్ట్రమ్ కుంభకోణంలో కరుణానిధి కూతురు జైలుకెళ్ళింది. లక్ష కోట్ల అవినీతిలో ఒక్కరైనా జైలుకెల్లారా? రష్యా వాళ్లు చౌకగా 30 రూపాయలకు భారతదేశానికి ముడిచమురు ఇస్తున్నారు. రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నా ముడిచమురు పెట్రోల్ బంకుల్లో చేరడం లేదు. ప్రజలకు అందడం లేదు. రష్యా చమురును మోడీ తన స్నేహితులకు ఇస్తున్నారు. సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయలు మోడీ స్నేహితులు లాభం పొందుతున్నారు. రష్యా ముడిచమురు దిగుమతిలో మతలబు ఏమిటి?? దమ్ముంటే బిజెపి సమాధానం చెప్పాలి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు విదేశాలకు వెళ్తున్నారు. ఒక్క జర్నలిస్టును కూడా వెంట తీసుకెళ్లడం లేదు. 11 ఏళ్ల కాలంలో ప్రధాని ఒక్క ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టలేదు. దేశంలో నిరుద్యోగులు నిరాశతో ఉన్నారు. నిరుపేదలు ఆకలితో ఉన్నారు. భారతదేశం చాలా కష్టాల్లో ఉందన్నారు. సెప్టెంబర్, 1991 లో మన దేశంలో ఉన్న బంగారాన్ని విదేశాలకు పంపి, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకున్నాము. కాంగ్రెస్ పార్టీ, మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల వల్ల భారతదేశ ప్రగతి పథంలో నడుస్తోంది.

**రాష్ట్ర విభజన - ఏపీ పరిస్థితి.** రాష్ట్ర విభజన వల్ల, ఆంధ్రా ప్రజలు సంతోషంగా లేరు. మూడు వారాల క్రితం నేను (చింతామోహన్) మెదక్ వెళ్లాను. తిరిగి వస్తున్న సమయంలో నానక్ రామ్ గూడ వద్ద, 40 ఎంతస్తుల భవనాలు, వందకు పైగా ఉన్నాయి. అది చూస . వైద్యం, విద్య, ఉపాధిలో ఏపీ కష్టాల్లో ఉంది. యూరియా దిగుమతులలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో యూరియా కొరతకు, రైతుల కష్టాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. జీఎస్టీ భారీగా పెంచి, కొంచెం తగ్గించి, దసరా కానుకగా పండగ చేసుకుంటున్నారు. ఓట్ చోరీ జరిగింది వాస్తవం. బిజెపి దొంగ ఓట్లు రాయించుకుంటోంది. ఈవిఎం లు ట్యాంపరింగ్ చేసి, 2019లో 119 సీట్లు బిజెపి గెలుచుకుంది. ఈవీఎం వ్యవస్థను తీసివేసి, బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలి. బిజెపి, మోడీ పరిపాలనలో పత్రికా స్వేచ్ఛ అరుంధతీ నక్షత్రంలా తయారైంది.శ్రీవారి హుండీలో కానుకలు చోరీ అంశంలో ఎవరు తప్పు చేసినా శిక్షకు అర్హులేనని మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు చింతా మోహన్ బదులిచ్చారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని, అందుకు అనుగుణంగా పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజలకు సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కుంచపు లక్ష్మి, ఎర్రోళ్ళ ఈశ్వరమ్మ, బి. మల్లేశ్వరి, ఎం. రవి కుమార్ లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రెండు లక్షల పదివేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహాల కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మహమ్మద్ చాంద్ పాషా, సంజీవ్, రవి గుప్తా, చోటు, నరేంద్ర సింగ్, నాయక్, రఘు గౌడ్, లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక వసతులను తీర్చడమే నిజమైన అభివృద్ధి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్,**
**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజల మౌలిక వసతులను తీర్చడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. బుధవారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, సంజయ్ పురి కాలనీలలో దాదాపు 50.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదకొండేళ్ల కాలంలో జగద్గిరిగుట్ట డివిజన్లోని పలు బస్తీలలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు వెచ్చించామని, రానున్న రోజుల్లో కూడా జగద్గిరిగుట్ట డివిజన్ పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనీ అన్నీ ప్రాంతాలలో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, బ్రహ్మానంద చారి, శశిధర్, సాజిద్, బండ మహేందర్, నాగరాజు, ప్రభాకర్, మైమూద్, విఘ్నేష్, సంతోష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవ వేడుకలు

**స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ పిలుపు**

హిమాయత్, నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్ ఆడి టోరియం నల్లకుంట లో ఉదయం 10.గం. లకు ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవ వేడుకలు జరుపుతున్నామని స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహా, గౌరవ అతిథిగా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఇతర హెల్త్ సంబంధిత ముఖ్య అధికారులు పాల్గొంటున్నారు. కనుక కనుక రాష్ట్రము లోని డి హెచ్, డి యం ఇ, టీ వి వి పి ల లో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ ,ఆర్ బి యస్ కే, 104, యూ పి హెచ్ సి, యన్ హెచ్ యం, 300 ఓ సి యస్ మరియు వివిధ ఏజెన్సీ లలో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ అందరూ పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సెంట్రల్ కమిటీ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## గాంధీభవన్ బతుకమ్మ సంబరాల్లో మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గాంధీభవన్లో జరిగిన బతకమ్మ వేడుకల్లో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ను మోస్తూ గాంధీభవన్లో సందడి చేశారు. ఇతర రాజకీయ మహిళా ప్రముఖులతో కలిసి బతకమ్మ పాటలతో ఆడి ,పాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఏఎన్ఆర్ పురస్కారం



నటీ మణి డా. ఆర్.ప్రసన్నా రాణి కి వంశీ ఏ ఎన్ ఆర్ పురస్కారాన్ని త్యాగారాయ గానసభలో ప్రధానం చేశారు.వంశీ ఇంటర్నేషనల్ ఈ అవార్డును ప్రధానం చేసింది.డా. వంశీ రామరాజు దైవజ్ఞ శర్మ హృషికేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి- నీలాల గగనాన నిండు వెన్నెల ఏ ఎన్ ఆర్ ...శీర్షికన ఈ పాటల సందడి పండుగగా జరిగింది!: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# బతుకమ్మ ఉత్సవాలకు ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డిని బుధవారం బీఆర్ఎస్ సీని యర్ నేతలు భాగ్యనంద్ రావు, అమీనుద్దీన్ లు మర్యాద పూర్వకంగా కలిశారు.మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్, మారుతీ నగర్,ఆర్టీసీ కాలనీలలో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాలకు హజరు కావాలని ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉషశ్రీ, గౌలీకర్ దినేష్, సంతోష్ గుప్తా, రాజు రాందాసు ముదిరాజ్, జానీ,రాణి,అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# 15వ ఇండియా క్లైమేట్ పాలసీ బిజినెస్ కాన్‌క్లేవ్ ప్రారంభం




హైదరాబాద్, 24 సెప్టెంబర్ 2025: ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) తన సెంటర్ ఫర్ సస్టైనబిలిటీ లీడర్‌షిప్ ఆధ్వర్యంలో 15వ ఇండియా క్లైమేట్ పాలసీ అండ్ బిజినెస్ కాన్‌క్లేవ్ బేగంపేటలోని హోటల్ వివంత లో నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, జపాన్ పర్యావరణ మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్‌లో క్లైమేట్ పాలసీ, కార్బన్ మార్కెట్ రంగంపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఫిక్కీ ఎన్విరాన్మెంట్ %డ% క్లైమేట్ చేంజ్ కమిటీ కో చైర్మన్, గ్రాస్కో గ్రూప్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు పరవస్తు మాట్లాడుతూ భారతదేశ వాతావరణ చర్యల్లో చారిత్రక నాయకత్వాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా క్యోటో ప్రోటోకాల్ క్లీన్ డెవలప్‌మెంట్ మెకానిజం (సీడీఎం)లో భారత ప్రాజెక్ట్ యాక్టివేషన్‌లో ముందుండన్నారు. క్యోటో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం మధ్య జపాన్ చేపట్టిన జాయింట్ క్రెడిట్ మెకానిజం ప్రాధాన్యతను ప్రశంసించారు. ఇది ఆర్టికల్ 6ని ముందుగానే ఊహించిందన్నారు. దాని కోసం రూపకల్పన చేయబడిందన్నారు. జపాన్ నిరంతర కృషి ఫలితంగా ఇప్పుడు భారత్, దక్షిణ కొరియా, సింగపూర్, స్వీడన్ వంటి దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకునే దశకు చేరిందన్నారు. జాతీయ స్థాయిలో తీసుకున్న లక్ష్యాలు ప్రతిష్టాత్మక మైనవన్నారు. వీటిని స్వయంగా సాధించాల్సి ఉందన్నారు. ఆర్టికల్ 6 వంటి మెకానిజం అధిక వ్యయ ప్రాజెక్టుల ఆచరణలో ఉన్న అంతరాన్ని తగ్గించడంలోనూ, విదేశీ పెట్టుబడులు, సాంకేతికతను ఆకర్షించడంలోనూ కీలకమని చెప్పారు. ఈ సందర్భంగా జపాన్ పర్యావరణ మంత్రిత్వ శాఖ గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ బ్యూరో జేసీఎం ప్రాజెక్టులు, ఇంటర్నేషనల్ మార్కెట్ మెకానిజం ప్రిన్సిపల్ మేనేజర్ కోహే కినామే మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు కొత్త వ్యాపారాలకు, పెట్టుబడులకు అవకాశం అందిస్తుందన్నారు. జేసీఎం అనేది పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6 క్రింద కార్బన్ మార్కెట్ సాధనమన్నారు. ఇందులో జపాన్ భాగస్వామ్య దేశాలతో కలిసి డీకార్బనైజేషన్ ప్రాజెక్టులపై పని చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టులు పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సామర్థ్యాభివృద్ధి వంటి అంశాలను కలిగి ఉంటాయన్నారు. వీటి ద్వారా లభించే క్రెడిట్లు ఆయా దేశాలు తమ జాతీయ స్థాయిలో లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ కో చైర్మన్ మీలా జయదేవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం తీసుకున్న అటవీకరణ, పునరుత్పాదక ఇంధనం, సస్టైనబుల్ వాటర్ మేనేజ్‌మెంట్ వంటి వినూత్న కార్యక్రమాలు ఎనలేనివన్నారు. ఈ కాన్‌క్లేవ్ వ్యాపార రంగంలోని ఆవిష్కరణలను విధాన పరమైన చట్టాలతో అనుసంధానం చేయడం ద్వారా సస్టైనబుల్ గ్రోత్ సాధించడంలో, భారతదేశాన్ని వాతావరణ నాయకుడిగా నిలిపే దిశలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అందరూ విస్తృతమైన ఆలోచనలు, ధైర్యమైన ఆవిష్కరణలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్థిరమైన, సహనశీల భవిష్యత్తును సమిష్టిగా నిర్మించుకుందామన్నారు. ఈ సమావేశంలో ఎంఓఈఎఫ్‌సీసీ మాజీ కార్యదర్శి అశోక్ లావాసా కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ముగింపు ప్రసంగం చేశారు. పారిస్ ఒప్పందం ఆర్టికల్ 6 అమలు భాగస్వామ్య కేంద్రం డైరెక్టర్ కజుహిసా కోకుట్సు, ఆర్టికల్ 6, కార్బన్ ప్రైసింగ్ స్పెషలిస్ట్, ఆర్సీసీ మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా, దక్షిణాసియా, యూఎన్ఎఫ్‌సీసీసీ ఉమామహేశ్వరన్ కృష్ణన్, మహీంద్రా గ్రూప్, ఆదిత్య బిర్లా గ్రూప్, డెలాయిట్, నేచర్ కన్జర్వెన్సీ ఇండియా, హిందాల్కో ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో ప్రధానంగా చర్చించిన విషయాలు.. పారిస్ ఒప్పందం, నెట్ జీరో లక్ష్యాల కింద భారత్ మార్గదర్శనం, ఆర్టికల్ 6 మెకానిజంలు, అంతర్జాతీయ కార్బన్ మార్కెట్లలో అవకాశాలు, శుభ్ర ఇంధనం, వాతావరణ ఇన్నోవేషన్‌ను వేగవంతం చేయడంలో పెట్టుబడుల పాత్ర, వాతావరణ ప్రతిస్పందకత, సాంకేతిక పరిజ్ఞానం అవలంబనలో వ్యాపార దృక్పథాలు ఉన్నాయి. ఇండియా క్లైమేట్ పాలసీ %డ% బిజినెస్ కాన్‌క్లేవ్ గురించి ఈ కాన్‌క్లేవ్‌ను ఫిక్కీ 2007 నవంబర్‌లో 'ఇండియా కార్బన్ మార్కెట్ కాన్‌క్లేవ్' పేరుతో ప్రారంభించింది. ఆ సమయంలో ఈ వేదిక ద్వారా గ్లోబల్ కార్బన్ క్రెడిట్ కొనుగోలు దారులు, ఇన్వెస్టర్లు, ఫైనాన్షియర్లు భారతీయ వాటాదారుల విస్తృత వర్గాలతో పరిచయం అయింది. 2013లో ఈ కాన్‌క్లేవ్ పేరు 'ఇండియా క్లైమేట్ పాలసీ %డ% బిజినెస్ కాన్‌క్లేవ్' గా మార్చబడింది. దీని ద్వారా దేశీయ, అంతర్జాతీయ వాతావరణ విధానం, వ్యాపార, వాతావరణ మార్పు తగ్గింపు, అనుసరణ చర్యలపై దృష్టి పెట్టబడింది. ఈ కాన్‌క్లేవ్ ప్రారంభంలో కేవలం కార్బన్ మార్కెట్లపై కేంద్రీకృతమైన వేదికగా ఉండగా, కాలక్రమేణా ఇది కార్బన్ మార్కెట్లు మాత్రమే కాకుండా దేశీయ, అంతర్జాతీయ వాతావరణ విధానాలపై కూడా దృష్టి పెట్టే వేదికగా అభివృద్ధి చెందింది. ఇది పాలసీ డైలాగ్, గ్లోబల్ డెవలప్‌మెంట్స్‌పై జ్ఞాన వినిమయం, వాతావరణ మార్పు, అనుసరణలో కార్పొరేట్ చర్యలను ప్రదర్శించే వేదికగా కొనసాగుతోంది. గత 15 ఏళ్లలో ఈ కాన్‌క్లేవ్ 30కి పైగా దేశాల నుంచి గ్లోబల్ భాగస్వామ్యం కలిగి ఉంది. వాతావరణ మార్పు, కార్బన్ మార్కెట్ రంగాల్లోని అన్ని విభాగాల వాటాదారులను ఆకర్షించింది.

**ఫిక్కీ గురించి ..** ఫిక్కీ భారతదేశంలో అతి పెద్ద, పురాతనమైన అగ్రవ్యాపార సంస్థ. ఇది 1927లో స్థాపించబడింది. భారత స్వాతంత్ర్య పోరాటం, పారిశ్రామికీకరణ, ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారతదేశం ఎదుగుదల ఇవన్నీ ఫిక్కీ చరిత్రతో ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వేతర లాభాపేక్ష లేని ఈ సంస్థ భారత వ్యాపార %డ% పారిశ్రామిక రంగాల స్వరానికి ప్రతినిధ్యం వహిస్తుంది. పాలసీ రూపకల్పనపై ప్రభావం చూపడం, చర్చలను ప్రోత్సహించడం, పాలసీ మేకర్స్‌తో పాటు పౌర సమాజంతో అనుసంధానం కలిగి ఉండడం ద్వారా ఫిక్కీ పరిశ్రమల అభిప్రాయాలు, ఆందోళనలను స్పష్టంగా వ్యక్తపరుస్తుంది. ఫిక్కీ తన సభ్యులకు భారతీయ ప్రైవేట్, పబ్లిక్ కార్పొరేట్ రంగాల నుంచి బహుళజాతి సంస్థల వరకు సేవలు అందిస్తోంది.

## ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### ఎమ్మెల్యే కాలె యాదయ్య




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే కాలెయాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వాహకులు గౌండ్ల శివకుమార్, బి. ప్రదీప్ లు నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ బేక్స్ అండ్ కేక్స్ ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత వ్యాపార రంగంలో అడుపెట్టడం అభినందనీయమని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దని యువతకు సూచించారు. స్థానిక వ్యాపారాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. వినియోగదారులను ఆకర్షించేలా నాణ్యమైన పదార్థాలు వాడాలని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బందారు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్‌లు మలిపెద్ది వెంకటేశంగుప్త, రెడ్డిశెట్టి మధు సూదన్ గుప్త, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు గౌండ్ల వెంకటయ్య, సత్తయ్య, శ్రీనివాస్, మహేందర్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, రాజు, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, న్యాయవాది రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

### మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) : మండలంలోని అజ్జిన తండా గ్రామంలో మంగళవారం సాయంత్ర మృతి చెందిన జర్పుల మంగి కుటుంబ సభ్యులకు అంత్య క్రియల కోసం మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ బుధవారం రూ. 5 వేలు ఆర్థిక సాయాన్ని అంద జేశారు. గ్రామంలో ఎవరు మృతిచెందిన అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాతి చంద్రయ్య, జర్పుల పెంటు, బద్దు, బోజ్యానాయక్, సిలివేరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటపల్లిలో దుర్గాదేవికి ఘనంగా పూజలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): కేశంపేట మండలం చింతకుంటపల్లిలో శ్రీదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి విరూపాక్షయ్య, మాజీ సర్పంచ్ పార్వతమ్మ, గ్రామస్తులు జంగయ్యయాదవ్, పంచాయితీ కార్యదర్శి మురళి, అమ్మవారి భక్తులు రమేష్‌యాదవ్, నరేష్‌యాదవ్, నర్సింలుగౌడ్, శ్రీహరి, నందకిశోర్, అక్షయ్‌చంద్రలతో పాటు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## హైటెన్షన్ వైర్ల బాధిత రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకోవాలి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): రైతు సంక్షేమ ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కడ్తాల్ మండల కేంద్రంలో 17రోజులుగా బీదర్ నుండి మహేశ్వరం 765కెవి హైటెన్షన్ విద్యుత్ లైన్ బాధిత రైతులు ధర్నా చేస్తున్నా కనిపించడం లేదా అని బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నిర్మ్యారి యాదగిరి ప్రశ్నించారు. తప్పుడు అలైన్‌మెంట్‌తో ఏర్పాటుచేసే హైటెన్షన్ విద్యుత్ లైన్‌తో తమకు ఉన్న ఎకరా, అర ఎకరా భూములు కోల్పోయి తమ కుటుంబాలు రోడ్డున పడతాయని బాధిత రైతులు చేస్తున్న దీక్షలను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో బీదర్ నుండి మహేశ్వరం వరకు 765 హైటెన్షన్ విద్యుత్ ఏర్పాటును నిరసిస్తూ బాధిత రైతులు చేపట్టిన దీక్షలు బుధవారం 17వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతుల దీక్షలకు బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నిర్మ్యారి యాదగిరి సంఘీభావం పలికి మాట్లాడుతూ తమ భూములు కాపాడుకోవడానికి రైతులు శాంతియుతంగా దీక్షలు చేపడితే కనీసం కాంగ్రెస్ ప్రభుత్వ పక్షాన రైతుల ఇబ్బందులు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే రాకపోవడం విడ్డూరంగా వుందన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సహకారంతో బాధిత రైతుల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని నిర్మ్యారి పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో, ఫోర్త్ సిటీకి 10 కిలోమీటర్ల




దూరంలో ఉన్న కడ్తాల్ మండలం దినదిన అభివృద్ధి చెందుతుంటే మండల రైతులకు ఉరితాడుగా 765 కె.వి హైటెన్షన్ విద్యుత్ లైన్ మారుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. రైతులు చేపట్టిన ఆందోళనకు పార్టీలు, సంఘాలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలంతా మద్దతు పలుకాలని నిర్మ్యారి యాదగిరి కోరారు. ఈ కార్యక్రమంలో హైటెన్షన్ విద్యుత్ లైన్ బాధిత రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు లేక అధ్వాన్నంగా మారిన బొగ్గులకుంట జలమండలి



▶▶ కార్యాలయానికి తాళం వేసిన కార్పొరేటర్ ▶▶ బతుకమ్మ ఆడి నిరసన ▶▶ కాళీ కుర్చీలకు వినతి పత్రాలు సమర్పణ ▶▶ ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వదిలేసింది ▶▶ డీజీఎం మేనేజర్ శాశ్వత ప్రాతిపదికన లేక ఇబ్బందులు ▶▶ ఇన్చార్జి మేనేజర్‌తో సమస్యలు తీరడం లేదు ▶▶ గాలిలో దీపంలో మారిన బొగ్గులకుంట జలమండలి కార్యాలయం ▶▶ గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ వినూత్న నిరసనలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బొగ్గులకుంట జలమండలిలో అధికారులు లేని కారణంగా తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ప్రజలతో కలిసి ఆందోళనకు దిగారు. బుధవారం ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీష్మ ఓం ప్రకాష్, బాధిత ప్రజలు, బీజెపి నాయకులతో కలిసి బొగ్గులకుంట జలమండలి కార్యాలయం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. జీఎం, డీజీఎం, మేనేజర్ లు శాశ్వత ప్రాతిపదికన కార్యాలయంలో లేకపోవడంతో హనుమాన్ టెక్డి, గౌలిగూడ, ఇసామియా బజార్, జహీరాబాయి , కంద స్వామి, తుల్జాగూడ, పూల్ బాగ్ బస్తీలలో వాటర్ వర్క్స్ పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని ఆవేదన చెందారు. ప్రజల ఫిర్యాదులతో తాము తీవ్ర ఆందోళనకు గురై, బాధిత అధికారులకు చెబుదామంటే కార్యాలయంలో ఉండరని తెలిపారు. హిందీ నగర్ కు చెందిన ఏ ఈ కులశేఖర్ ను బొగ్గులకుంట బాధ్యతలు అప్పజెప్పడంతో న్యాయం జరగడం లేదని చెప్పారు. ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వస్తే కుర్చీలు ఖాళీగా ఉంటాయని, ఆన్లైన్ కంప్లైంట్ చేస్తే వర్క్ పూర్తయిందంటూ చేయకుండానే ఫోన్లకు మెసేజ్లు వస్తాయని చూపించారు. ప్రజలు మంచినీరు, మురుగునీరు కలిసిపోయిన నీటిని తాగలేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. దసరా పండగ వేల వశిష్ట అపార్ట్మెంట్, చౌదరిబాగ్ ప్రాంతాలలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలతో ఇండ్లలోకి నీళ్లు వచ్చి పప్పులు, ఉప్పులు తడిసి ఆకలికి పిల్లలు పెద్దలు అలమటిస్తున్నారని అన్నారు. డెలివరీ అయిన స్త్రీలు సైతం తాగేందుకు నీళ్లు లేక అల్లాడిపోతున్నట్లు వెల్లడించారు. చౌదరిబాగ్ ప్రాంతంలో వస్తున్న కలుషిత నీటితో ప్రజలు గత రెండు వారాలుగా నరకాన్ని చూస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వాడుకునేందుకు సైతం నీరు లేక పక్క బస్తీల నుంచి బకెట్లలో తెచ్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గన్ ఫౌండ్రి డివిజన్ ను పూర్తిగా గాలికి వదిలేసినట్లుగా అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు. తమ డివిజన్లో నానాటికి మోరీల, మానువల్, వాటర్ లైన్ సమస్యలు పెరిగిపోతున్నాయని ఆక్రోశించారు. జలమండలిలో పర్మినెంట్ ఉద్యోగులు లేక కుర్చీలు వేలవేల బోతున్నట్లు వెల్లడించారు. చౌదరి బాగ్ లో వస్తున్న కలుషిత నల్ల నీటితో నింపిన బాటిల్లను మధ్యలో పెట్టి బతకమ్మ ఆడి ప్రభుత్వం పై తమ నిరసనను తెలిపారు. ఖాళీగా ఉన్న డీజీఎం, మేనేజర్ కుర్చీలకు కార్పొరేటర్ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఇచ్చి, దండం పెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆయా అధికారులు కుర్చీలను బయటకు తెచ్చి కార్యాలయ ఆవరణలో వేసి ఆ ప్రాంత బాధిత ప్రజలు దండం పెట్టి తమ బాధలను కుర్చీలకు తెలిపారు. ఇలా నాలుగు గంటలుగా కార్పొరేటర్ బాధిత ప్రజలు నిరసనలను వ్యక్తం చేస్తున్నప్పటికీ జలమండలి ఉన్నత అధికారులు ఎవరు అక్కడికి రాకపోవడం, వారి సమస్యలు తీర్చేందుకు హామీ ఇవ్వకపోవడం వారిలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. చివరకు మధ్యాహ్నం మూడు గంటలకు వచ్చిన జీఎం.. కార్పొరేటర్ చెప్పిన సమస్యలను విని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. శాశ్వత డీజీఎం, మేనేజర్ లేనందున ప్రతిరోజు జలమండలి పరిధిలోని బస్తీలలో తమతో పాటు పర్యటించాలని కోరారు. సంవత్సరాలుగా ఇష్ట వేసిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వెంటనే డిజిఎం, మేనేజర్లను నియమించాలని ఆమె కోరారు. ఎట్టకేలకు కదిలి వచ్చిన జీఎం హామీలతో కార్పొరేటర్ , బాధిత ప్రజలు తమ నిరసనలను విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బాధిత బస్తీ ప్రజలు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఆకట్టుకున్న అన్నపూర్ణ అష్టకం ప్రవచన సప్తాహం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం బిఎన్‌రెడ్డినగర్‌లో వనస్థలిపురం భక్త సమాజం వారు శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం రెండవ రోజు అన్నమరాజు ప్రభాకర్‌రావుచే అన్నపూర్ణ అష్టకం ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్యవర్గ సభ్యులు, మహిళా భక్తులు ప్రవచనాన్ని తిలకించి ఆనందించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన సభ్యులు సిహెచ్ మంగపతిరావు ప్రవచన కర్తను సభకు పరిచయం చేస్తు పద్య బంధకవి, సాహితీ వేత్తని అనేక ఆధ్యాత్మిక పుస్తకాలు రచించి, విశ్లేషించిన అనుభవజ్ఞులని తెలిపారు. అటువంటి వారి ప్రవచనం ఆలయంలో నిర్వహించడం భక్తులందరికి ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు ఈ నవరాత్రుల్లో అన్నపూర్ణ అష్టకం విని తరించాలన్నారు. అన్నమరాజు ప్రభాకర్‌రావు తన ప్రవచనంతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు ముందుగా ప్రవచన కర్తను పూల మాలతో సత్కరించారు. వనస్థలిపురం భక్త సమాజం వారు తమకు అవకాశం ఇచ్చి అన్ని ప్రవచనాలు నిర్వహిస్తున్న దేవాలయ కార్యవర్గ సభ్యులకు, భక్తులకు సిహెచ్‌విఆర్‌కె మూర్తి, ధర్మాచార్య సుగ్గుణ శ్రీ రాములు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కొలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలె జగన్నాదం పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా రాజరాజేశ్వర పీఠం అధిపతులు మెల్లూరి నవీన్‌శర్మ, కాలనీ యూత్ అధ్యక్షులు కొలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో డివిజన్లోని ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ సంతోషాలు మరియు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు, మరియు నేతాజీ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి నవరాత్రుల పురస్కరించుకొని మాతృమూర్తులకు చీరల పంపిణీ



చార్మినార్, మేజర్ న్యూస్:శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాలయ పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రుల పురస్కరించుకొని మాతృమూర్తులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బహదూర్పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. దేవాలయ పాలక మండలి చైర్మన్ మాచర్ల నరేందర్, సభ్యులు దేవేందర్ యాదవ్, ఎస్.కృష్ణ, కంపే దేవేందర్, ఎస్. హరి బాబు, కె. సుధా రాణిల తో కలిసి మాతృమూర్తులకు చీరలు పంపిణీ చేశారు. ఇదిలావుంటే ఈ నెల 28 ఆదివారం నాడు దేవాలయ ప్రాంగణంలో జరిగే బతుకమ్మ సంబరాలలో అందరూ పాల్గొని విజయప్రదం చెయ్యాలని వారు కోరారు.

## నేడు ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలోని పార్కులోగల మహా చింతచెట్టు కింద 1908 మూసి నది వరదల విపత్తు స్మరణ స్మారక సభ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః1908 సెప్టెంబరులో హైదరాబాద్ నగరంకు మూసినదికి భయంకరమైన వరదలు వచ్చాయి. ఈ విపత్తులో అప్పట్లో అనేక ప్రాణ నష్టం సంభవించాయి. భారీగా విధ్వంసం జరిగింది. ఈ విషాదకర ఘటన నగరవాసులను తీవ్రంగా కలచివేసింది. అనంతరం ప్రధాన ప్రణాళిక సంస్కరణలకు దారితీసింది. అందులో భాగంగా హైదరాబాద్ నగరంను ప్రణాళికబద్ధంగా చేసి,ఆధునీక నగర రూపకల్పన దిశగా రూపాంతరం చెందడానికి దారితీసింది. గత 17 సంవత్సరాలుగా ఫోరం ఫర్ ఏ బెట్టర్ హైదరాబాద్ సంస్థ,సెంటర్ ఫర డెక్కన్ స్టడీస్,పలు స్వచ్ఛంధ సంస్థలతోకల్సి అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 1908 వరదల సమయంలో 150 మందికి పైగా ప్రాణాలను రక్షించిన మహా చింతచెట్టుకింద స్మారక ,ఐక్యతా సమావేశంను నిర్వహిస్తుంది. ఈసారి 117వ వార్షికోత్సవ సందర్భంగా ఫోరం ఫర్ ఏ బెట్టర్ హైదరాబాద్ సంస్థ ఈ స్మారక ,ఐక్యతా సమావేశాన్ని ఈనెల 25వ తేది గురువారం ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు ఉస్మానియా జనరల్ ఆసుపతి ప్రాంగణంలో నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా వరద బాధితులకు నివాళులు అర్పించడంతోపాటు నగరపు కాలువల వ్యవస్థ,సుస్థిర ప్రణాళికపై తగిన అవగాహన కల్పించడం తగిన లక్ష్యంగా చేసుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హైదరాబాద్ ఫోరం ఫర్ ఏ బెట్టర్ చైర్మన్,పట్టణ అండ్ ప్రాంతీయ ప్రణాళిక నిపుణుడు మణికొండ వేదకుమార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశంను నిర్వహిస్తున్నట్లు,ఈ సమావేశంలో పలువురు పర్యావరణవేత్తలు,విద్యార్థులు, ఉపాధ్యాయులు,వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొంటున్నట్లు చైర్మన్ వేదకుమార్ మణికొండ,కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ బాషాలు తెలిపారు.

## అక్కినేని పురస్కారాలు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :త్యాగరాయ గాన సభలో జరిగిన జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వేడుకలో అక్కినేని పురస్కారాలు అందుకున్న ప్రతిభా వంతులతో డాక్టర్ కే వీ రమణా చారి

# స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా చెప్పుకునే బతుకమ్మ పండుగను రాష్ట్ర క్రీడా శాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా ఎల్‌బీ ఇండోర్ స్టేడియంలో ఈరోజు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున ఏర్పాట్లు, సాంప్రదాయ కార్యక్రమాల విన్యాసం, మహిళా ఉద్యోగినుల, కోచ్‌ల మరియు క్రీడాకారిణుల ఉత్సాహకరమైన పాల్గొనడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి సతీమణి శ్వాకిటి లలితా శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని, బతుకమ్మ పండుగకు ఇచ్చే సాంస్కృతిక ముల్యం మరియు సమన్వయ శక్తిపై ప్రజలకు సందేశమివేశారు. ఆమె ప్రసంగంలో చెప్పినట్టు, "బతుకమ్మ పండుగ మన సంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతిని ఒకదానితో ఒకటి సమ్మిళితం చేస్తూ ఈ తేజోమయ వారసత్వాన్ని అనుసరిస్తుంది" అని అన్నారు వేదికపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ గారి సతీమణి డాక్టర్ రుచి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సతీమణి శ హర్షశ్రీ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి తదితర మహిళా నాయకులు, అధికారులు ఉత్సాహంతో పాల్గొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ మహిళా ఉద్యోగినిలు, వారి కుటుంబసభ్యులు మరియు కోచ్‌లు ప్రత్యేకంగా సమాగమమై, బతుకమ్మ పాటలు, పంచరత్నమైన సంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాల ద్వారా కార్యక్రమాన్ని ఝుంకారాన్ని తీసుకువచ్చారు.

ఉత్సవ సమయంలో పాల్గొన్న కొందరు మహిళా ఉద్యోగినులు, కోచ్‌లు తమ అనుభవాలను పంచుకుంటూ, క్రీడా రంగంలో మహిళల పాత్ర ఆగకుండా సామాజిక, సాంస్కృతిక చర్యల ద్వారా మరింత బలోపేతం కావాలని అధుష్టించారు. కార్యక్రమ నిర్వాహకుల ప్రకారం, ఈ వేడుక ద్వారా ఉద్యోగుల మధ్య సాంఘిక సఖ్యత పెరిగి, సాంస్కృతిక పరిరక్షణకు చిన్న నుండి పెద్ద వరకూ ప్రజల్లో అవగాహన పెరుగుతుందని భావిస్తున్నారు.

సామూహికంగా నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం ఖచ్చితంగా క్రీడా శాఖ యొక్క సామాజిక బాధ్యతా నిర్వాహకత్వానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ప్రత్యేకంగా పేర్కొనదగ్గది: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇలాంటి పెద్ద స్థాయిలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సాధారణ ప్రజలే కాకుండా ప్రభుత్వ సంస్థలలోనూ సాంస్కృతిక పఠనం పెరిగిన సంకేతం అని అంచనా వేస్తున్నారు. చిన్న పెద్ద హోదా తేడా లేకుండా అన్ని వర్గాల వారు ఒక వేదికపై కలిసి పండుగను జరుపుకోవడం సమాజంలో సామరస్యానికి తోడ్పడుతున్నదని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

వేదికపై పాడే బతుకమ్మ పాటలు, పాటలతో కూడిన నృత్యాల ప్రచారం మహిళల సాంస్కృతిక ఆనందానికి కారణమయినందడమే కాక, యువతలో సాంప్రదాయ విలువల పునర్జాగృతి తీసుకొస్తున్నదని కూడా నిర్వాహకులు గమనించారు. స్థానిక కళాకారులు, క్రీడా విభాగం తరఫున ప్రత్యేక వర్క్‌షాప్‌లు మరియు చిన్న కార్యక్రమాల ద్వారా పండుగ సంస్కృతి వచ్చే తరాల వైపు నిలుపు చేయాలని ఆకాంక్ష ప్రకటించబడింది.

కార్యక్రమం ముగింపులో సాంఘిక ఏకత్వాన్ని పండుగ ద్వారా బలోపేతం చేయడం, మహిళల పాత్రను మరింత ముందుకు తీసుకు రావడం, ప్రభుత్వ విద్యా-క్రీడా సంస్థల ద్వారా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం వంటి సంక్షిప్త నిష్కర్షలు వెలువడ్డాయి. స్పోర్ట్స్ అథారిటీ ద్వారా నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుక రాష్ట్రం మొత్తానికి ఒక సానుకూల సంకేతంగా నిలుస్తోంది ు క్రీడా రంగం మాత్రమే కాదు, సాంస్కృతిక పరిరక్షణలో కూడా ప్రభుత్వ సంఘాలని సమూహాలు కలిసి ముందొచ్చే సమయం ఇది అని అనేకం అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు చిగురు సాయి ప్రసాద్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతంనగర్ 141 డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిగురు సాయిప్రసాద్ యాదవ్ బుధవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ ప్రెసిడెంట్ టి.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ సంద ర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కొనసాగు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతుండటం శుభసూచకమన్నా రు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ తమ ప్రభుత్వం వచ్చాకా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా అమలవుతున్నాయన్నారు .బీసీలకు 43 శాతం రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత లభిస్తుంద న్నారు. పార్టీలో చేరిన చిగురు సాయిప్రసాద్ యాదవ్ ను మైనంపల్లి హన్మంతరావు అభి నందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బీకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం యాంటీ ర్యాగింగ్ పై ఎల్ బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వేధించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ర్యాగింగ్ విషయంలో యాంటీ ర్యాగింగ్ కమ్యూనిటీకి ఫిర్యాదు చేయాలని చెప్పారు.



'శ్రమైక జీవన సౌందర్యం!!'-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- 500 ఏళ్ల చారిత్రాత్మక శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం
- స్వామివారి కల్యాణాన్ని వీక్షించి పులకించిన భక్తజనం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్









జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లిలో అతి ప్రాచీనమైన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. నగర శివారు మాడిపల్లి గ్రామంలో సుమారు 500 ఏళ్ల చారిత్రాత్మక శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, స్వయంభు శ్రీ భూదేవి సమేతగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిగా వెలిసారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఉదయం బాల భోగము ఆవాహనము, బలిహారము నిర్వహించి, 11 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా, స్వామివారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. భక్తులు గోవింద నామ స్మరణలతో పులకించి పోయారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు శశిధర్ పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, కమిటీ సభ్యులు చీమలదారి చెన్నయ్య, గొండ్యాల శేఖర్ ముదిరాజ్, ఎలుకపల్లి అనిత, కానుగుల భాస్కర్, గుర్జని రాధిక, అర్చకులు సుధీర్ కుమార్ వారిని ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో మామిడిపల్లి, పహాడీషరీఫ్, జల్ పల్లి, శ్రీరామ కాలనీ, కాటేదాన్, శంషాబాద్, మైలార్ దేవ్ పల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. మధ్యాహ్నం స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారిని మామిడిపల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధల నడుమ స్వామివారికి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్,దాతలు ఎడ్ల కృష్ణారెడ్డి, ఎడ్ల రఘువీర్ రెడ్డి, ఎడ్ల వాసుదేవారెడ్డి, దామోదర్ సచిన్ సోని, మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్, స్థానిక నాయకులు లాల్ విజయ్ గౌడ్, గుర్జని గణేష్ గౌడ్, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత సాధ్యంటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24 ): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత సాధ్యమని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ దేవి గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాన్ని దర్శించిన టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ, జగదీష్ శర్మతో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి, కార్యదర్శి గుద్దేటి మహేష్, మహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను, భీమనపల్లి దుర్గయ్య, ఎంగలి యాదగిరి, మసున గిరి, గాజుల శ్రీను, మసున మురళీధర్, ఎంగలి ప్రసాద్, ఎంగలి శ్రీధర్, రచ్చ శ్రీరాములు, గుర్రం భద్రయ్య, గుద్దేటి నిరంజన్, చిలివేరి వాసు, వనం యాదయ్య, కోట రాఘవేందర్, అప్పం శివ, చెరుకు యాదయ్య, గుద్దేటి శివ, మహిళలు భక్తులు, పద్మశాలి సంఘం నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.